తీన్మార్
విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలుబడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టలు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

teenmaardesk@gmail.com

for e-paper scan now

ములుగు | సంపుటి : 02 | సంచిక : 264 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 3 జనవరి 2024 | పేజీలు : 08 | వెల ‘ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.



# పెండింగ్ చలాన్లపై కన్నేసిన నేరగాళ్లు


రాంగ్‌రూట్‌లో దోపిడీకి గురవుతున్న చలాన్లు

ఈ-చలాన్ టీఎస్ పోలీస్.ఇన్ పేరుతో నకిలీ వైబ్‌సైట్

2 లో..

## సింగరేణి సంస్థ ఛైర్మన్ గా బాలరామ్ నాయక్ నియామకం

జీఏడీలో రిపోర్ట్ చేయాలని స్పష్టం చేసిన ప్రభుత్వం



2 లో..

## ప్రభుత్వం కోరితే 48 గంటల్లో కేంద్రం విచారణ చేయిస్తుంది

విచారణ చేయించే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి ఉందా, లేదా

కాళేశ్వరం అవినీతిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘాటు వాఖ్యలు



2లో..



ఆంధ్రాలో మొదలుకానున్న

## అన్నా చెల్లెల్ల రాజకీయ పోరు

ఆంధ్ర రాజకీయాల్లో పెను మార్పులకు తెరతీయనున్న షర్మిల

షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖాయం

జనవరి 4న కాంగ్రెస్ లో చేరేందుకు ముహూర్తం ఫిక్స్

2

## కాళేశ్వరం భారీ అవినీతి కారకులను కఠినంగా శిక్షించాలి

మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి



2 లో..



## అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ తేదీ పొడిగింపు లేదు

కుటుంబానికి ఒకే దరఖాస్తు చేసుకోవాలి

స్పష్టం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

2లో..

## మేడారం జాతరకు ఉచిత ప్రయాణానికి అనుమతులు బంద్

పూర్తిస్థాయిలో స్పెషల్ బస్సులను నడిపించాలని ఆర్టీసీకి ఆదేశాలు




.. వివరాలు 2లో

## గురుకుల టీచర్ పోస్టుల ఫలితాల వెల్లడికి ఏర్పాట్లు పూర్తి

1:2 నిష్పత్తిలో ప్రకటించనున్న మెరిట్ జాబితా




2 లో..

# పెండింగ్ చలాన్లపై కన్నేసిన నేరగాళ్లు

హైదరాబాద్, జనవరి 02 (తీన్మార్ న్యూస్): పెండింగ్ చలాన్లు కట్టడానికి తెలంగాణ పోలీసులు బంపర్ ఆఫర్ ఇస్తే దాన్నీ రాంగ్‌రూట్‌లో క్యాష్ చేసుకుని అడ్డంగా దోచేస్తున్నారు సైబర్ కేటుగాళ్లు. ఇప్పుడు జరిగిన మోసం తెలిస్తే ఎవరైనా షాక్ అవుతారు. ఏకంగా చలాన్లు కట్టేందుకు నకిలీ వెబ్‌సైటే తెరిచేసి అడ్డగోలు దందా మొదలెట్టారు సైబర్ నేరగాళ్లు. ఈ విషయం గుర్తించిన వెంటనే దాన్ని బ్లాక్ చేసిన పోలీసులు పబ్లిక్‌ని ఎలర్ట్ చేస్తున్నారు. ఈ-చలాన్ టీఎస్ పోలీస్.ఇన్ పేరుతో నకిలీ వైబ్‌సైట్ క్రియేట్ చేశారు కేటుగాళ్లు. అధికారికంగా అయితే ఈ-చలాన్. టిఎస్పోలీస్.జీఓవి.ఇన్ పబ్లిక్‌వ్యూ వెబ్‌సైట్‌లో మాత్రమే పే చేయాలి. లేదు అంటే.. పేటీఎం, మీ-సేవా సెంటర్స్‌లో పెండింగ్ చలాన్స్ క్లియర్ చేసుకోవచ్చు. పోలీస్ వెబ్‌సైట్ కాకుండా ఇతర ఆప్షన్లు కూడా ఉండడంతో ఈ తరహాలోనే పబ్లిక్‌ని చీట్ చేసేందుకు ఏకంగా ఈ-చలాన్ టీఎస్ పోలీస్.ఇన్ అని క్రియేట్ చేశారు. టిఎస్పోలీస్ అనే పదాలు చూసి చాలామంది ఇదే ఒరిజినల్ అనుకుని డబ్బులు కట్టారు. ఈ నకిలీ వెబ్‌సైట్ క్రియేట్ చేసినవాళ్లను గుర్తించే పనిలో ఉన్నారు సైబర్ క్రైమ్ పోలీసులు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ట్రాఫిక్ చలాన్ల క్లియరెన్స్‌కు భారీ డిస్కౌంట్ పెట్టింది. టూవీలర్స్,త్రీ వీలర్స్‌పై 80 శాతం, ఆర్టీసీ బస్సులపై 90 శాతం, కార్ల సహా ఇతర ఫోర్‌వీలర్లకు 60 శాతం రాయితీ ప్రకటించారు. దీంతో చాలా మంది వాటిని క్లియిర్ చేస్తున్నారు. ఇదే అదనుగా ఫేక్ వెబ్‌సైట్ క్రియేట్ చేసి మోసానికి తెరతీశారు.



## సింగరేణి సంస్థ చైర్మన్ గా బాలరామ్ నాయక్ నియామకం

హైదరాబాద్, జనవరి 02 (తీన్మార్ న్యూస్): సింగరేణి సంస్థ చైర్మన్ గా బాలరామ్ నాయక్ కు నియమించారు. సింగరేణి సీఎండీ ఎన్ శ్రీధర్ పదవి కాలం ముగియడంతో జీఏడీలో రిపోర్ట్ చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆయన స్థానంలో బలరాం నాయక్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం బాలరామ్ నాయక్ సింగరేణి ఫైనాన్స్ డైరెక్టర్ ఉన్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో బలరాం నాయక్ సింగరేణి ఫైనాన్స్ అండ్ వెల్ఫేర్ బాధ్యతలతో పాటు సీఎండీగా అదనపు బాధ్యతలు తీసుకోనున్నారు. శ్రీధర్ 2015 జనవరి 1 నుంచి సింగరేణి సీఎండీగా ఉన్నారు. సింగరేణి చరిత్రలో 9 ఏళ్ల పాటు సుధీర్ఘంగా కొనసాగిన సీఎండీగా రికార్డు సాధించారు. శ్రీధర్ హయాంలో సింగరేణి అనేక విజయాలు సాధించడంతో విమర్శలు కూడా ఎదుర్కొంది. కేంద్రం శ్రీధర్ వ్యవహార శైలిపై అభ్యంతరం వ్యక్తం చేసినా శ్రీధర్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వం అతన్ని కొనసాగించింది. శ్రీధర్ తీరుపై మొదటి నుంచి విపక్షాలు, కార్మిక సంఘాలు అసంతృప్తితో ఉన్నాయి. కార్మికులు కూడా శ్రీధర్ తొలగించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే శ్రీధర్ పై బదిలీ వేటు వేసింది. ఇంకా చాలా శాఖల్లో పలువురు ఐఏఎస్ లు విమర్శలు ఎదుర్కొంటున్నారు. ముఖ్యం నవీన్ మిట్టల్ పై భారీగా ఆరోపణలు వస్తున్నాయి.

## కాళేశ్వరం భారీ అవినీతి కారకులను కఠినంగా శిక్షించాలి

తెలంగాణ బ్యూరో, జనవరి 02 (తీన్మార్ న్యూస్): కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భారీ అవినీతి జరిగిందని, ఇందుకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని తెలంగాణ జనసాధన సమితి రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్ చేశారు. అవినీతి సొమ్మును ప్రజా ఖజానాకు జమ కట్టాలని కోరారు. ఇవాళ జస్టిస్ చంద్రకుమార్, జాగో తెలంగాణ కన్వీనర్, మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వానికి భజన పరులుగా ఉన్న ఇరిగేషన్ ఉన్నతాధికారులను తక్షణం తొలగించాలని డిమాండ్ చేశారు. అన్నారం, మేడి గడ్డ, సుందిళ్ల బ్యారేజీల్లో ఏది కుంగినా నిర్మాణ సంస్థదే బాధ్యత అన్నారు. ప్రజా ఖజానా నుంచి ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టొద్దని అన్నారు. ప్రభుత్వానికి ఎల్ అండ్ టీ సంస్థ రాసిన లేఖను తక్షణం బయటపెట్టాలని కోరారు. ఈ రౌంట్ టేబుల్ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులు, ఇంజినీర్లు, సామాజిక వేత్తలు పాల్గొని తమ అభిప్రాయాలను షేర్ చేసుకున్నారు.

## ప్రభుత్వం కోరితే 48 గంటల్లో కేంద్రం విచారణ చేయిస్తుంది

హైదరాబాద్, జనవరి 02 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం కోరితే కాళేశ్వరం అవినీతిపై 48 గంటల్లో కేంద్రం సీబీఐతో విచారణ చేయిస్తుందని బీజేపీ స్టేట్ చీఫ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వేల కోట్ల ప్రజాధనం వెచ్చించి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ చేయించే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి ఉందా, లేదా అని ప్రశ్నించారు. ఎన్నికలకు మందు సీబీఐతో విచారణ చేయిస్తామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు కేసీఆర్ కు, ఆ ఫ్యామిలీకి మేలు చేసేలా జ్యుడీషియల్ ఎంక్వైరీ అంటున్నారన్నారు. దీనిపై ప్రజలకు అనేక అనుమానాలున్నాయని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటేనని, ఈ రెండు పార్టీలకు మధ్య మజ్లిస్ రాయబారం నడిపిందనే డౌట్స్ ఉన్నాయని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అతిపెద్ద స్కాంపై రివ్యూలు, పరిశీలనలు చేస్తున్న సీఎం, మంత్రులు సీబీఐ ఎంక్వైరీ విషయాన్ని పట్టించుకోవడం లేదున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పూర్తి స్థాయిలో మెజార్టీ లేనందునే బీఆర్ఎస్ తో ఏదైనా రహస్య ఒప్పందం కుదుర్చుకున్నదా..? అన్న అనుమానాలు కలుగుతున్నాయని చెప్పారు. ఈ రెండు పార్టీలు ఒక్కటి కాదని నిరూపించుకునేందుకు సీబీఐ విచారణ కోసం కేంద్రానికి ముఖ్యమంత్రి లేఖ రాయాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అని సవాలు చేసిన వాళ్లు ఇప్పుడెందుకు సీబీఐ విచారణ కోరడం లేదన్నారు. ఈ రెండు పార్టీల నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు.

## ఆంధ్రాలో మొదలుకానున్న అన్నా చెల్లెల్ల రాజకీయ పోరు

తెలంగాణ బ్యూరో, జనవరి 02 (తీన్మార్ న్యూస్): అసెంబ్లీ ఎన్నికల ముందు నుంచే వినిపిస్తోన్న ప్రచారమే ఇప్పుడు నిజం అయ్యింది. వైఎస్ఆర్టీపీ చీఫ్ వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారనేది వాస్తవమే అయ్యింది. కాంగ్రెస్ పార్టీలో చేరటమే కాకుండా ఏకంగా పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేస్తున్నట్లు ప్రకటించేశారు. 2024, జనవరి 4వ తేదీన ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఖర్గే, రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ లో చేరేందుకు ముహూర్తం ఫిక్స్ చేసుకున్నారు. ఈ మేరకు ఢిల్లీ నుంచి కాంగ్రెస్ పార్టీ ఆహ్వానం కూడా అందింది ఆమెకు. ఈ సందర్భంగా పార్టీ నేతలతో మాట్లాడిన వైఎస్ షర్మిల రెండు తెలుగు రాష్ట్రాల్లో స్టార్ క్యాంపెయినర్ గా పని చేస్తానని ప్రకటించారు. ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ పదవి ఇస్తామని అధిష్టానం హామీ ఇచ్చిందని, ఏపీ పీసీసీగా ఉండమని అడిగారని దీనిపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. భవిష్యత్ లో ఖమ్మం లేదా నల్గొండ పార్లమెంట్ స్థానం నుండి పోటీ చేస్తానని షర్మిల స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత షర్మిలకు ఏ పదవి ఇస్తారన్న దానిపైనా ఇప్పుడు ఉత్కంఠ నెలకొంది. ఆమెకు ఏఐసీసీ లేదా ఏపీ పీసీసీ పదవి ఇస్తారని వార్తలు వినిపిస్తున్నాయి. షర్మిలకు పీసీసీ అధ్యక్ష పదవి ఇచ్చేందుకు రాహుల్ మొగ్గు చూపుతున్నట్టు తెలుస్తుండగా ఏఐసీసీ, సీడబ్ల్యూసీలో ఏదైనా ఒక పదవి ఇచ్చే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఇది ఇలా ఉంటే ఆంధ్రాలో అన్నా చెల్లెల్ల మధ్య భారీ రాజకీయ పోరు ఉండనున్నట్లు రాజకీయ వర్గాలు వెల్లడిస్తున్నాయి.. అంతే కాకుండా షర్మిల కాంగ్రెస్ లో చేరడంతో ఆంధ్ర రాజకీయాలలో భారీ మార్పులు.. చేర్పులు జరుగుతాయని, ప్రధాన పార్టీల ఓటు బ్యాంకులు చిలక తప్పదని, షర్మిల కీలక పాత్ర పోషించనున్నారని విశ్వసనీయ రాజకీయ వర్గాల వెల్లడి.

## గురుకుల టీచర్ పోస్టుల ఫలితాల వెల్లడికి ఏర్పాట్లు పూర్తి

హైదరాబాద్, జనవరి 02 (తీన్మార్ న్యూస్): సంక్షేమ గురుకులాల్లో 9,210 పోస్టుల భర్తీకి గత ఏడాది ఆగస్టులో నిర్వహించిన రాత పరీక్ష ఫలితాలు వెల్లడించేందుకు గురుకుల నియామక బోర్డు ఏర్పాట్లు పూర్తిచేసింది. నియామకాల్లో మహిళలకు సమాంతర రిజర్వేషన్లు అమలు చేయడంపై న్యాయస్థానం నుంచి స్పష్టత రాగానే మెరిట్ ఆధారంగా 1:2 నిష్పత్తిలో జాబితాను ప్రకటించనుంది. అనంతరం ధ్రువపత్రాల పరిశీలన, తుది జాబితాల వెల్లడికి కనీసం మూడు నెలలకు పైగా సమయం పట్టే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఈ విద్యాసంవత్సరం ముగిసేలోగా నియామకాలు పూర్తిచేసి, పోస్టింగులు ఇవ్వాలని బోర్డు లక్ష్యంగా పెట్టుకుందని సమాచారం. హైకోర్టు నుంచి స్పష్టత రాగానే తొలుత డిగ్రీ, తర్వాత జూనియర్ లెక్చరర్లు, పీజీటీ పోస్టులకు 1:2 నిష్పత్తిలో జాబితాలు ప్రకటించనున్నారు. ధ్రువ పత్రాల పరిశీలనకు స్లాట్ విధానాన్ని అమలు చేయనున్న సంగతి తెలిసిందే.

## మేడారం జాతరకు ఉచిత ప్రయాణానికి అనుమతులు బంద్

హైదరాబాద్, జనవరి 02 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో మేడారం జాతరకు ఆర్టీసీ ప్రయాణికులకు చార్జీల మోత మోగనున్నది. సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా పూర్తిగా స్పెషల్ బస్సులనే నడుపాలని ప్రభుత్వం ఆర్టీసీ అధికారులను ఆదేశించినట్టు తెలిసింది. తద్వారా మహాలక్ష్మి పథకం కింద బస్సుల్లో మహిళలకు కల్పిస్తున్న ఉచిత ప్రయాణాన్ని దూరం చేసేందుకు వ్యూహం రచించింది. జనవరిలో సంక్రాంతి పండుగ, ఫిబ్రవరిలో సమ్మక్క-సారలమ్మ జాతల నేపథ్యంలో ఆర్టీసీ బస్సుల్లో లక్షలాది మంది మహిళలు ప్రయాణం చేసే అవకాశం ఉన్నది. అదే జరిగితే నష్టం తప్పదనే భయం ప్రభుత్వంలో నెలకొన్నది. దీంతో పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్‌ల స్థానంలో ప్రత్యేక బస్సులను నడిపించి చార్జీలు వసూలు చేయాలని ఆర్టీసీని ఆదేశించినట్టు తెలుస్తున్నది. మహాలక్ష్మి పథకం అమలుతో ప్రస్తుతం బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణంతో ఆక్యుపెన్సీ పెరిగినా, ఆదాయం భారీగా పడిపోయింది. రోజు సంస్థ ఆదాయం రూ.7 కోట్ల నుంచి రూ.9 కోట్లకు పడిపోయింది. ఈ క్రమంలో సమక్క-సారలమ్మ జాతర నేపథ్యంలో లక్షల మంది మహిళలు బస్సుల్లో ప్రయాణిస్తే ఆర్టీసీ నిండా మునిగే ప్రమాదమున్నది. ఈ నేపథ్యంలో మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి ప్రభుత్వం చెక్ పెట్టే దిశగా అడుగులు వేస్తున్నది. పల్లెవెలుగు, ఆర్టీసీ బస్సులను తగ్గించి పూర్తిస్థాయిలో స్పెషల్ బస్సులను నడిపించాలని ఆర్టీసీని ఆదేశించినట్టు సమాచారం. ఇప్పటికే రవాణాశాఖ మంత్రి ఆర్టీసీ అధికారులతో చర్చించినట్టు తెలిసింది. స్పెషల్ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అనుమతి లేదని ఇప్పటికే ప్రకటించిన నేపథ్యంలో ప్రజల నుంచి వ్యతిరేకత ఉండదని భావిస్తున్నట్టు తెలుస్తున్నది. ప్రభుత్వం వ్యూహాత్మకంగా బస్సుల్లో మహిళ ఉచిత ప్రయాణాన్ని తొలగించే ప్రయత్నాలు చేస్తున్నదని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## ఓటు నమోదుకు 5న చివరి అవకాశం

### ఫిబ్రవరి 8న తుది జాబితా ప్రకటించనున్న ఇసి

హైదరాబాద్, జనవరి 02 (తీన్మార్ న్యూస్): సార్వత్రిక ఎన్నికల్లో ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకోవడానికి మరో మూడు రోజులే గడువు మిగిలింది. జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు, ఇప్పటి వరకు ఓటుహక్కు లేనివారు తమ ఓటుహక్కు నమోదు చేసుకోవడానికి కేంద్ర ఎన్నికల సంఘం ఈ నెల 5వ తేదీ వరకు అవకాశం ఇచ్చింది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 8న తుది ఓటరు జాబితాను ప్రకటించనున్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించుకోవడానికి ప్రస్తుతం కొనసాగుతున్న ఓటరు జాబితా సవరణలో దరఖాస్తు చేసుకున్న వారికి అవకాశం లభించనున్నది. ఓటరు చిరునామా మార్పు, వివరాలను సరిచేసుకోవడం, చనిపోయిన వారు, నివాసం మారిన వారి ఓట్లను తొలగించేందుకు వెసులుబాటు ఉన్న ది. అందిన దరఖాస్తులపై ఈ నెల 6 నుంచి ఫిబ్రవరి 22 వరకు విచారణ చేస్తారు. ఆన్‌లైన్ ద్వారా వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని ఎన్నికల సంఘం తెలిపింది. ఆఫ్‌లైన్ ద్వారా తహసీల్ కార్యాలయాల్లో దరఖాస్తులు అందించవచ్చని పేర్కొన్నది.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు: పల్లా

హైదరాబాద్, జనవరి 02 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి సంక్షేమ పథకాలు అర్హులైన లబ్దిదారులకు మధ్యవర్తులు లేకుండా అందేలా చూడాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం జనగామ పట్టణ కేంద్రంలోని 22వార్డ్ లో ప్రభుత్వ పట్టణ గురుకుల కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు.. ఈ సందర్భంగా స్థానిక పట్టణ నాయకులతో ఎమ్మెల్యే పల్లా కలియ తిరుగుతూ అధికారులతో మాట్లాడి సూచనలు ఇచ్చారు. ప్రభుత్వ పథకాలను ముందుగా నిరుపేదలకు అందేలా చూడాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు.


## పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి, కాంగ్రెస్‌లను ఓడించాలి



### ఆ రెండు పార్టీలకు తెలంగాణపై ప్రేమలేదు
### ఇచ్చిన హామీలపై కాంగ్రెస్ వెనకడుగు
### దుబ్బాక కృతజ్ఞతా సభలో మాజీమంత్రి హరీష్ రావు

హైదరాబాద్, జనవరి 02 (తీన్మార్ న్యూస్): వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు గుణపాఠం చెప్పాలని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రయోజనాలు బీజేపీ, కాంగ్రెస్‌కు పట్టవని అన్నారు. కేసీఆర్‌కు రైతుల మీద ఉన్న ప్రేమ కాంగ్రెస్‌కి ఉందా అని నిలదీశారు. 4 వేల ఫించన్ ఇస్తామన్నారు.. ఇచ్చారా అని నిలదీశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 9వ తేదీన 2 లక్షలు రుణమాఫీ అని చెప్పి ఇప్పుడు మాట తప్పారన్నారు. 6 కాంగ్రెస్ గ్యారెంటీలపై ప్రశ్నిస్తుంటే తనకు తొందరెక్కువ అని అంటున్నారు..కాంగ్రెస్ నేతలు ఏం చెప్పారో అదే తాను గుర్తుచేస్తున్నానని ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. మంగళవారం నాడు దుబ్బాకలో బీఆర్ఎస్ కృతజ్ఞత సభ నిర్వహించారు. ఈ సభలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ రోజాశర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీష్‌రావు మాట్లాడుతూ... ప్రభుత్వం రాలేదని నిరాశ పడవద్దని మనకు ఇది ఒక స్పీడ్ బ్రేకర్ లాంటిదేనని చెప్పారు. తెలంగాణకు బీఆర్ఎస్ శ్రీరామ రక్ష లాంటిదన్నారు. మనం ఎన్నో విజయాలు, అపజయాలు చూశాం.. మనకు పూల బాట తెలుసు, ముళ్ల బాట తెలుసునని అన్నారు. బీఆర్ఎస్ లేకుంటే తెలంగాణనే లేదన్నారు. కాంగ్రెస్ నేతలు అధికారంలోకి రావడానికి ఒకటి కాదు రెండు కాదు.. 412 హామీలు ఇచ్చారని మండిపడ్డారు. కరెంట్ బిల్లు కట్టవద్దని తాము అధికారంలోకి రాగానే 200 యూనిట్లు ఫ్రీ అని కాంగ్రెస్ నేతలు చెప్పారన్నారు. ఇప్పుడు మాత్రం ముక్కుపిండి మరీ కరెంట్ బిల్లులు వసూలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. తాము రాగానే రైతు బంధు 15000 ఇస్తామన్నారు.. ఇచ్చారా అని ప్రశ్నించారు. ప్రజలతో కలిసి మెలిసి ఉందాం.. తెలిసో తెలియకో ఏమైనా పొరపాట్లు జరిగి ఉంటే సరిదిద్దుకుందామన్నారు. భవిష్యత్తు మనదే.. కార్యకర్తలు అధైర్య పడద్దని చెప్పారు. ఏడాది తర్వాత ఖచ్చితంగా ప్రజలు మళ్లీ మనల్నే ఆదరిస్తారని.. ఇప్పటికే ప్రజల్లో ఆలోచన మొదలైందన్నారు. రెండు జాతీయ పార్టీలకు కేంద్రంలో అధికారం కావాలి తప్ప, తెలంగాణ ప్రయోజనాలు పట్టవని మండిపడ్డారు. తెలంగాణ రాగానే లోయర్ సీలేర్ పవర్ ప్రాజెక్టు ఉన్న ఏడు మండలాలను బీజేపీ ఆంధ్రలో కలిపిందని.. దానికి కాంగ్రెస్ మద్దతును ఇచ్చిందని ధ్వజమెత్తారు. ఆ రోజు రాజ్యసభలో కాంగ్రెస్ మద్దతు ఇవ్వకపోతే ఆ ఏడు మండలాలు ఆంధ్రలో కలిసేవి కాదని చెప్పారు. తెలంగాణ ప్రయోజనాలు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు పట్టవన్నారు. రాష్ట్ర హక్కుల కోసం పోరడాలంటే అది బీఆర్ఎస్‌కే సాధ్యమన్నారు. బీజేపీ అడుగులకు మడుగులు వత్తే పార్టీ కాంగ్రెస్ అని హేలన చేశారు. రేపు పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు అడగాలంటే ఇచ్చిన హామీలు కాంగ్రెస్ నెరవేర్చాలన్నారు. ఇచ్చిన మాట తప్పిన కాంగ్రెస్ వైఖరిని ప్రజల్లో చర్చకు పెట్టాలని ఎమ్మెల్యే హరీష్‌రావు పేర్కొన్నారు.

## అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ తేదీ పొడిగింపు లేదు



హైదరాబాద్, జనవరి 02 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న ప్రజా పాలన అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ తేదీ పొడిగింపు లేదని స్పష్టం చేశారు మంత్రి పొన్నం ప్రభాకర్. జనవరి 2వ తేదీ హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. షెడ్యూల్ ప్రకారం జనవరి 6వ తేదీలోపు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వమే ఫాం ఇస్తుంది కనుక కుటుంబానికి ఒక దరఖాస్తు చేసుకోవాలని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పథకాలకు సంబంధించి ఒకే దరఖాస్తు చేసుకోవాలని ముందుగా నిర్ణయించినట్లు జనవరి 6వ తేదీ వరకు మాత్రమే దరఖాస్తు తేదీ ఉంటుందని, పొడిగించటం లేదని వివరించారు మంత్రి పొన్నం ప్రభాకర్. అభయ హస్తం కింద దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ అని గడువు ముగిసిన తర్వాత స్థానిక ఎమ్మార్వో ఆఫీసులో దరఖాస్తు చేసుకోవచ్చని గతంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. అందుకు భిన్నంగా ఇప్పుడు మంత్రి పొన్నం ప్రభాకర్ 6వ తేదీ వరకు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని గడువు పెంపు లేదని ప్రకటించటం విశేషం. డిసెంబర్ 28వ తేదీ నుంచి ప్రజాపాలన పేరిట కాంగ్రెస్ 5 గ్యారెంటీలకు దరఖాస్తులను స్వీకరిస్తుంది. లక్షల్లో ధరఖాస్తులు వస్తున్నాయి. ఎక్కువగా పెన్షన్, ఇళ్లకు ధరఖాస్తులు అందజేస్తున్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# మహిళల విద్యకు దారి దీపం

మనకు సేవా రంగం అనగానే ఒక ఫ్లోరెన్స్ నైటింగేల్, ఒక మదర్ థెరిస్సా గుర్తుకు వస్తారు. వారి స్థాయిలో, వారి కంటే ముందుగానే సావిత్రి బాయి పూలే మహారాష్ట్రలో గొప్ప సామాజిక విప్లవానికి పునాది వేశారు. దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి పూలే పేరు పొందారు. 1831 జనవరి 3న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో నయాగావ్ అనే గ్రామంలో ఒక రైతు కుటుంబంలో జన్మించింది. ఆమె తన తొమ్మిదవ ఏటనే పన్నెండేళ్ళ జ్యోతిరావు పూలేతో 1840లో వివాహం జరిగింది. నిరక్షరాస్యులైన ఆమె భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో వారి వద్దనే విద్యనభ్యసించి, విద్యావంతురాలు అయింది. ఉపాధ్యాయ శిక్షణపొంది, 1848 జనవరి 1న భర్త జ్యోతిబా పూలేతో కలిసి అణచివేతకు గురైన కులాల బాలికల కోసం పుణెలో సావిత్రిబాయి మొదటి పాఠశాలను ప్రారంభించింది. అట్టడుగు వర్గాలు, మహిళలకు చదువు, సంపద లాంటి సమస్త హక్కులు నిరాకరించబడిన సమాజంలో ఆనాటి కట్టుబాట్లను, సాంప్రదాయాలను ఎదిరించి, విధి నిర్వహణ విషయంలో ఎన్ని అవమానాలు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో ఎదుర్కొని నిలిచి, గెలిచారు. కేవలం నాలుగు సంవత్సరాల కాలంలోనే గ్రామీణ ప్రాంతాలలో 20 పాఠశాలలను ప్రారంభించి, ఉచిత విద్యనందించి, విద్యా ఉద్యమాన్ని ప్రారంభించిన ఆమె వయసు కేవలం 18 ఏళ్లు మాత్రమే. జీవిత కాలం మొత్తంలో 52 పాఠశాలను ప్రారంభించారు. అయితే ఈ క్రమంలో ఆమె ఆధిపత్య భావజాలం గల వారి నుండి అనేక దాడులు, అవమానాలను ఎదుర్కొన్నది. ఈ నేపథ్యంలో చివరికి 1849 లో భర్తతో కలిసి గృహ బహిష్కరణకు గురి కావలసి వచ్చింది. స్త్రీ, పురుషులు కులమతాలకు అతీతంగా విద్య నభ్యసించడం సహజమైన హక్కు అని, అందుకే అందరూ చదవాలి, అందరూ సమానంగా బతకాలి అని అనునిత్యం తపించిన సామాజిక విప్లవమూర్తి సావిత్రి బాయి. ఆమె మానవ హక్కుల గురించి, ఇతర సామాజిక సమస్యల గురించి, స్త్రీలను చైతన్య పరచడానికి 1852లో మహిళా సేవా మండల్ అనబడే మహిళా సంఘాన్ని స్థాపించింది. లింగ వివక్షలకు తోడుగా కుల, పితృస్వామ్య వ్యవస్థల అణచివేతకు వ్యతిరేకంగా, స్త్రీల సాధికారత కోసం ఈ సంస్థ పని చేసేది. మహిళా హక్కులే మానవ హక్కులు అని తొలిసారిగా నినదించిన గొప్ప విప్లవ వనిత సావిత్రి బాయి పూలే. అసత్యాలతో అగ్రవర్ణాల దురహంకారపు నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ నిర్మాణమైన సమాజంలో సత్యాన్ని శోధించడానికి 1873లో తన భర్త జ్యోతి బాపూలేతో కలిసి సత్యశోధక్ సమాజ్‌ను ప్రారంభించింది. బాల్య వివాహాలు, మూఢ నమ్మకాలకు, సతీసహగమనానికి వ్యతిరేకంగా, వితంతు పునర్వివాహాల కోసం బలమైన ఉద్యమాన్ని నడిపారు. దాని మహిళా విభాగం సావిత్రి బాయి పూలే ఆధ్వర్యంలో నడిచేది. పురోహితులు లేకుండా వివాహాలు, ఇతర శుభకార్యాలను ఈ సంస్థ ద్వారా చేసేవారు. బాల్యంలోనే వైధవ్యాన్ని అనుభవిస్తున్న ఎంతో మంది ఆడపిల్లలకు అన్నం పెట్టి ఆశ్రయం కల్పించారు.

గర్భవతులైన వారికి పురుళ్లు పోసి, వారి జీవితాలకు వెలుగు నిచ్చారు. ఆ విధంగా పురుడు పోసుకుని తన వద్దే వదిలేసిపోయిన ఓ బిడ్డను అక్కున చేర్చుకుని యశ్వంత్‌గా పేరు పెట్టి తమ ఆశయాలకు, ఆకాంక్షలకు తగ్గట్టుగా పెంచి పెద్ద చేశారు. డాక్టర్ గా సమాజానికి అందించారు. వితంతువులకు శిరోమండనం చేయడాన్ని తీవ్రంగా ఖండించడమే కాక, క్షురకులను చైతన్యపరిచి వితంతువులకు శిరోముండనం చేయబోమని వారి చేత 1860లో సమ్మె కూడా చేయించారు. 1870లో ఒకసారి, 1896లో మరొకసారి దేశంలో తీవ్ర కరువు ఏర్పడినప్పుడు ఆమె చేసిన కృషి అనన్య సామాన్యం. కరువువాత పడిన కుటుంబాలలోని అనాథ బాలలను దాదాపు రెండు వేల మందిని అక్కున చేర్చుకొని వారికి తమ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని అందిచారు. మరో మిత్రురాలు ఫాతిమా బేగంతో కలిసి విద్యా విప్లవానికి నాంది పలికారు. ఆంగ్ల విద్యని నేర్చుకోవడం ద్వారా బహుజనులు తమ హక్కుల గురించి తెలుసుకోగలుగుతారని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. 1890లో భర్త జ్యోతిరావ్ పూలే మరణిస్తే అంత్యక్రియలు జరిపే సందర్భంలో బంధువులు, దత్తపుత్రులు ఘర్షణ పడుతుంటే సనాతన ఆచారాలకు విరుద్ధంగా తానే ఆయన చితికి నిప్పంటించి అంత్యక్రియలు చేసి, అభ్యుదయ భావాలు కలిగిన సంస్కరణవాదిగా చరిత్రలో స్థిరస్థాయిగా నిలిచి పోయింది. సావిత్రీ బాయి మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు మాత్రమే కాకుండా గొప్ప రచయిత్రి. 1854లో కావ్య పూలే అనే ఒక కవితా సంపుటి రచించారు. అభంగ్ అనే రచన ఆనాటి సామాజిక పరిస్థితులకు అద్దం పట్టేలా ఉండేది. సూటిగా, సరళంగా, ప్రకృతి వర్ణన, జానపద కళలు ప్రతిబింబించే కావ్య రచనలు చేశారామె. 1891లో ప్యావన్ కాశీ సుభోధ్ రత్నాకర్ 11 పేరిట కవితా సంపుటిని ప్రచురించారు. పండుగలు, పబ్బాలు వంటి ఆర్భాటాల కోసం శక్తికి మించిన ఖర్చులు చేసే వాళ్ళను విమర్శిస్తూ 'కర్జ్' అనే వ్యాసం రాశారు. మూఢ విశ్వాసాలు ఆచరించినంత కాలం ప్రజల జీవితాల్లో ఎలాంటి మార్పురాదని గుర్తించి తన కవితల్లో హేతుబద్ధత ప్రతిబింబించే విధం గా రచనలు చేశారు. క్రాంతి బాయిగా ప్రజలందరూ పిలుచుకునే సావిత్రిబాయి పూలే ఆధునిక భారత దేశ చరిత్రలో ధ్రువతారగా వెలుగొందుతూనే ఉంటుంది.

1897లో ఆమె మరణం కూడా ప్రజా సేవలోనే పొందింది. పుణె నగరంలో ఒక వీధిలో ప్లేగు వ్యాధి భయంకరంగా విలయతాండవం చేస్తున్న రోజులు. ఆమె వ్యాధిగ్రస్థులకు సేవ చేస్తున్న క్రమంలో పాండు రంగ గైక్వాడ్ కొడుకు ప్లేగు వ్యాధి బారినపడడం గమనించి, ఆసుపత్రికి తీసుకు వచ్చేవారు ఎవరూ లేక స్వయంగా తానే తన 66వ ఏట భుజంపై ఆ బాలుడిని వేసుకొని, ఆసుపత్రికి తీసుకు వస్తున్న సందర్భంలో ఆ బాలుడి శ్వాస ఆమె పీల్చడం వల్ల తాను కూడ వ్యాధి బారిన పడింది. ఆ బాలుడు బతికాడు కాని, ఆమె మరణించింది. సావిత్రి బాయిని స్ఫూర్తిగా తీసుకొని వివిధ రంగాలలో రాణించిన మహిళలు ఎందరో మనకు చరిత్రలో కనిపిస్తారు. వారు డాక్టర్ ఆనంది బాయి జోషి. ఈమె పాశ్చాత్య వైద్యంలో పట్టా పొందిన మొట్టమొదటి మహిళా వైద్యురాలు. పండిత రమాబాయి సంఘ సంస్కర్తగా, మహిళల విద్య కోసం, విముక్తి కోసం మార్గదర్శకులుగా గుర్తింపు పొందింది. రమాబాయి రనాడే మహిళా హక్కుల కార్యకర్తగా, సామాజిక కార్యకర్తగా కూడా ప్రసిద్ధి చెందారు. తారాబాయి షిండే సామాజిక కార్యకర్తగా, మహిళా హక్కుల కార్యకర్తగా కృషి చేశారు.

# అయోధ్య రామ జన్మభూమి అక్షంతలు వితరణ

**- విద్యార్థులకు స్టడీస్ చైర్స్**

**- వాసవి వనిత క్లబ్ నేరేడుచర్ల వారి బహుకరణ**

నేరేడుచర్ల, జనవరి 02(తీన్మార్ న్యూస్): శ్రీ అయోధ్య రామ జన్మభూమి నిర్మాణ కార్యక్రమం రామ జన్మభూమి కమిటీ సభ్యులు అక్షంతలు వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్క మానవుని సమాజ సేవలో పాల్గొనాలని పేర్కొన్నారు. రామ జన్మభూమి నేరడుచర్ల సభ్యులు మరియు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



**విద్యార్థులకు స్టడీస్ చైర్స్ బహుకరణ**

నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల పదవ తరగతి విద్యార్థులకు సమకూరిన స్టడీ చైర్స్, నూతన సంవత్సర ఆగమనాన్ని పురస్కరించుకొని వాసవి వనితా క్లబ్స్, పదవ తరగతి చదువుచున్న విద్యార్థిని విద్యార్థులకు స్టడీ అవర్స్ మొదలైన సందర్భాన్ని పురస్కరించుకొని వారు చైర్స్ లో కూర్చొని చదువుకునే సౌకర్యాన్ని కలుగజేస్తూ 54 స్టడీ చైర్స్ 40 వేల రూపాయలు వెచ్చించి అందించారు. ఇటీవల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు విద్యార్థుల ఇబ్బందిని తెలియజేస్తూ వారిని సంప్రదించగా విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఉంటుందని, వెంటనే స్పందించి నేడుపాఠశాలలో పుర కమిషనర్ వెంకటేశ్వర్లు, వార్డ్ కౌన్సిలర్స్ అమరవరపు లలితా భరత్, ఆర్ నాగయ్య చేతుల మీదుగా అందించారు. కమిషనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వాసవి వనిత క్లబ్ నేరేడుచర్ల వారు నిస్వార్థ సేవలతో పేద వర్గాల పిల్లలు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఈ విధంగా సేవలందించడం మరియు పేదలు, ఆపన్నులకు మరియు ఇంకెన్నో ప్రజోపకారార్థం సేవలందిస్తూ ప్రజాభిమానాన్ని పొందాలన్నారు. మాట్లాడుతూ వాసవి వనిత క్లబ్ నేరేడుచర్ల వారి సేవలను కొనియాడారు.



ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ తమ ఆహ్వానం మేరకు ఇటీవల పాఠశాలకు విచ్చేసి అధ్యక్షులుగా ఉండి హామీ ఇచ్చిన క్లబ్స్ అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ వీరవెల్లి శ్రీలత లు ప్రస్తుతం జోన్ చైర్మన్ లుగా ఎన్నిక కాబడి మొదటి సేవా కార్యక్రమాన్ని ఈ విధంగా చేపట్టడం ఆనందదాయకమని నూతన సంవత్సరంలో నూతన ఉత్తేజంతో పరీక్షలకు సన్నద్ధం అవుతున్న పదవ తరగతి విద్యార్థులకు ఎంతో స్ఫూర్తినిచ్చే కార్యక్రమమని పేద విద్యార్థులు కలిగిన ప్రభుత్వ పాఠశాలల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో వనిత క్లబ్ ప్రతినిధులు గరినే, అరుణకుమారి ఈగ భాగ్యలక్ష్మి గెల్లి మహాలక్ష్మి రాచకొండ శోభ వాసవి క్లబ్ ప్రతినిధులు రాచకొండ శ్రీనివాసరావు, శేఖర్, మాశెట్టి సైదయ్య, పివిటి, ఊటుకూరు నటరాజ్, గజ్జల కోటేశ్వరరావు, నీలా రామ్మూర్తి, కిషన్, గోపాలకృష్ణ, గరిని ప్రసాద్, మధు, నాగేశ్వరరావు, అనంత సత్యనారాయణ, ఉపాధ్యాయులు నరసకుమారి పద్మావతి, సైదులు, శౌరి, వెంకటేశ్వరరావు, ప్రభాకర్ రెడ్డి, మాధవి, కళ్యాణి, నరసింహరావు, రవి, శ్రీనివాసరావు, స్రవంతి, భవాని, కల్పన, కృష్ణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# సర్వీస్ రూల్స్ ను రూపొందించండి

**- విద్యారంగాన్ని కాపాడండి**

**- ఎంఎన్ విజయ్ కుమార్ బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు**



పెబ్బేరు, జనవరి 02(తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఐదు తరగతులకు ఒకరిద్దరు ఉపాధ్యాయులు మాత్రమే పనిచేస్తున్నారు. కనీసం ఐదు పక్కా తరగతి గదులు ఉండాలి కానీ ఒకటి, రెండు గదులు మాత్రమే ఉన్నాయని, వాటిలో కూడా కొన్ని శిథిలావస్థలో ఉన్నాయి. గత ప్రభుత్వం స్కావెంజర్లను తొలగించడంతో తరగతి గదులు దుమ్ముధూళితో నిండి ఉంటున్నాయి. కొత్త ప్రభుత్వమైనా ఈ ఇబ్బందులను తొలగించాలి. ప్రస్తుత ప్రభుత్వం గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఫ్రీగా ప్రతి ఇంటికీ కరెంటు ఇవ్వాలని నిర్ణయించడం హర్షణీయమన్నారు. ఈ పథకాన్ని రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలకు వర్తింపజేస్తే ఇంకా బాగుంటుంది. అలాగే బడుల విద్యుత్ బకాయిల్ని కూడా రద్దుచేయాలి. గత ప్రభుత్వం 317 జీవో ద్వారా టీచర్లను ఆగమాగం చేసింది. పదేళ్లలో ఒకసారి మాత్రమే ప్రమోషన్లు, బదిలీలు నిర్వహించింది. కొందరు ఎలాంటి ప్రమోషన్ లేకుండా రిటైరయ్యారు. జీవో 5 ద్వారా ఎన్నికల ముందు చేపట్టిన బదిలీలు, పదోన్నతులు వివాదాస్పదమయ్యాయి. ఒక జోన్‌లో ప్రమోషన్లు ఇచ్చి రెండో మల్టీజోన్‌లో ఇవ్వక పోవడం అన్యాయం. దశాబ్ద కాలంగా పెండింగ్లో ఉన్న సర్వీస్ రూల్స్ రూపకల్పన చేసి కొత్త సర్వీస్ రూల్స్ రూపొందించి విద్యారంగాన్ని ఉపాధ్యాయుల సంక్షేమాన్ని పట్టించుకోవాల్సిన అవసరం నూతన ప్రభుత్వానికి ఎంతైనా ఉంది. అలాగే గెజిటెడ్ హెడ్‌మాస్టర్ పోస్టులు, ఎంఈవో పోస్టులతో పాటు ఖాళీలన్నిటినీ భర్తీ చేయాలి. నూతన ప్రభుత్వమైనా టీచర్ల బదిలీలు, ప్రమోషన్లు చేపట్టి విద్యావ్యవస్థను బాగుపరచి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా కృషి చేయాలి.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**- సర్పంచ్ బక్క రాంప్రసాద్**

ఆలేరు, జనవరి 02(తీన్మార్ న్యూస్): ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ బక్క రాంప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని రాఘవపురం గ్రామంలో ప్రజా పాలన గ్రామసభ నిర్వహించగా పాల్గొని మాట్లాడారు. అనంతరం అధికారులు లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆరే ప్రశాంత్ గౌడ్, మండల ప్రత్యేక అధికారి అనురాధ, తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు, ఎంపీఓ సలీం, నాయకులు పరీదే సంతోష్, తుంగ కుమార్, ఆరే బాలరాజ్ గౌడ్, తదితరులు ఉన్నారు

# వనపర్తి జిల్లా కేంద్రంలో ఉన్న తిరుమలయ్య గుట్టను పర్యాటక కేంద్రంగా చేయాలి

**- వనపర్తి బిజెపి టౌన్ అధ్యక్షుడు బచ్చు రాము**



పెబ్బేరు, జనవరి 02(తీన్మార్ న్యూస్): స్వామివారికి ప్రతినిత్యం ధూప దీప నైవేద్యాలతో కళ్యాణ మండపం మరియు పార్కు పాటు భక్తులకు త్రాగునీటి వసతిని కల్పించాలి. వనపర్తి జిల్లా కేంద్రానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి తిరుమలయ్య గుట్ట మీదికి శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి రావడం జరిగింది ఇక్కడ భారతీయ జనతా పార్టీ వనపర్తి టౌన్ అధ్యక్షుడు బచ్చు రాము నాయకత్వంలో ఇక్కడ రావడం జరిగింది ఇక్కడ వచ్చిన వారి ఆశయం కోసం గతంలో వనపర్తి జిల్లాకలెక్టర్ ను వారు గతంలో కలిశారు. ముఖ్య ఉద్దేశం తిరుమలనాథ స్వామి యొక్క భక్తులు వేలాది లక్షలాదిమంది శ్రావణమాసంలో ఇక్కడ రావడం జరుగుతుంది. అదేవిధంగా మనం ముఖద్వారంలో ఆంజనేయ స్వామి గుడి ఉన్నది అక్కడ దర్శించుకున్న తర్వాత పైకి వచ్చే ముందర ఈ గుట్ట కింది భాగంలో మరి ఆంజనేయస్వామి ఉంటాడు. అక్కడ కోనేరు ఉంటది శ్రావణమాసంలో యాదవులు దాసంగాలు చేయడం జరుగుతోంది అదేవిధంగా ఇక్కడ గ్రామాల నుంచి శ్రావణమాసంలో పెద్ద ఎత్తున భక్తులు రావడం జరుగుతోంది. కాబట్టి భారతీయ జనతా పార్టీ ఇక్కడ పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఒకటి అదేవిధంగా పైన కళ్యాణ మండపం ఏర్పాటు చేయడం ప్రధాన కోరిక ఏర్పాటు చేయాలని ప్రధాన సంకల్పంతో ఇక్కడ శ్రావణమాసంలో కూడా చాలామంది భక్తులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతోంది కాబట్టి ఈ పర్యాటక కేంద్రం వనపర్తి జిల్లాకు తలమానికంగా ఉంది తిరుమలయ్య గుట్టకు కావడానికి ప్రధాన కారణం భక్తుల కోరికలు ఏవైతే కోరుకుంటారో వారు మొక్కులు తప్పకుండా వారి కోరికలు నెరవేర్చే దేవుడు కనుక ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రం చేస్తే లక్షలాది మంది భక్తులు రావడం జరుగుతుంది ప్రతినిత్యం దూప దీప నైవేద్యం అర్చనలు అభిషేకాలు జరిగే విధంగా ఎంతో ఇష్టమైన శ్రీవెంకటేశ్వర స్వామిని వేలాది మంది భక్తులు దర్శించుకునే విధంగా త్రాగునీటి వసతి కల్పించాలని వనపర్తి భారతీయ జనతా పార్టీ టౌన్ అధ్యక్షుడు బచ్చు రాము కోరారు.

# శ్రీ పెద్దమ్మ ముదిరాజ్ యూత్ సంఘం అధ్యక్షునిగా సునీల్



ఆలేరు, జనవరి 02(తీన్మార్ న్యూస్): శ్రీ పెద్దమ్మ ముదిరాజ్ యూత్ అసోసియేషన్ నూతన కమిటీని మంగళవారం మండలంలోని కొలనుపాకలో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కాటబోయిన రాజు, అధ్యక్షులుగా కర్రే సునీల్, ఉపాధ్యక్షులుగా గుండెల మహిపాల్, ఎల్మ కనకరాజు, ప్రధాన కార్యదర్శిగా గుర్రాల రమేష్, కోశాధికారిగా బర్ల ప్రశాంత్, సహాయ కార్యదర్శిగా తలారి కనకయ్య, సలహాదారులుగా గువ్వ రాజు, నక్క ఎల్లేష్, గుర్రాల మహేందర్, కొన్ని శంకర్, బెదరబోయిన సుధాకర్, గుర్రాల శ్రీను, తదితరులను ఎన్నుకున్నారు.

# పేద కుటుంబానికి చేయూత



నేరేడుచర్ల, జనవరి 02(తీన్మార్ న్యూస్): నూతన సంవత్సరం సందర్భంగా క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నాడు పెంచికలదిన్నె గ్రామానికి చెందిన బొల్లేపల్లి వెంకమ్మ, కూతురు దుర్గ లు వారి భర్తలు చనిపోవడంతో కూతురు ఇద్దరు మనవరాలు తో సొంత ఇల్లు లేక జీవనం సాగిస్తున్న పేద కుటుంబానికి బియ్యం, నిత్యావసర వస్తువులు కిరాణా సరుకులు, బట్టలు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రాంతినికేతన్ సంస్థ అధ్యక్షులు సుంకరి క్రాంతికుమార్, అరిబండి కిరణ్ కుమార్, రావులపల్లి రోశయ్య, కందిబండ హరిప్రసాద్, కొప్పు రామకృష్ణ, యారవ సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# పేదల పాలిట వరం అభయ హస్తం



నేరేడుచర్ల, జనవరి 02(తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలనలో ఆరు గ్యారంటీల అమలుకు శ్రీకారం చుట్టి పేదల పాలిట వరం అభయ హస్తం పథకం అని కౌన్సిలర్ నూకల సుగుణ అన్నారు. నేరేడుచర్ల పురపాలక పరిధిలోని 10 వ వార్డులో మంగళవారం మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయ బాబు, కమిషనర్ వెంకటేశ్వర్లు తో అభయ హస్తం ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ నూకల సుగుణ మాట్లాడుతూ అర్హులైన పేద వర్గాలందరూ తప్పకుండా దరఖాస్తులు చేసుకోవాలని వంద , రోజులలో అన్ని గ్యారెంటీలు అమలు చేయుటకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి, కౌన్సిలర్ రణపంగ నాగయ్య, పిఏసిఎస్ సభ్యులు తాళ్ల రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో దరఖాస్తులను స్వీకరించిన మర్రి నిరంజన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, జనవరి 02 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీలోని తొమ్మిదో వార్డులో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 6 గ్యారంటీలు అమలులో భాగంగా దరఖాస్తు దారుల నుండి పత్రాలను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాయకులు, కౌన్సిలర్ మర్రి నిరంజన్ రెడ్డి స్వీకరించారు. ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన 6 గ్యారెంటీల హామీలను తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత 6 గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తుందని లబ్ధిదారులకు న్యాయం చేకూరుస్తామని హామీ ఇచ్చారు. ఇది ప్రజల ప్రభుత్వమని అర్హులైన ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపతి గళ్ళ రాజు, నాయకులు పల్లె సాయి బాబా గౌడ్, వెంకటయ్య, నరసింహ, జి శేఖర్, పల్సా రవీందర్, అధికారి స్వప్న, 9వ వార్డులోని దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్యారంటీలను సద్వినియోగం చేసుకోవాలి

**- ప్రజల వద్దకే పాలన**
**- అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందాలి**
**- యాచారం తహశీల్దార్ శ్రీకాంత్ రెడ్డి**
**- మాల్ సర్పంచ్ పడకంటి కవిత శేఖర్ గౌడ్**



యాచారం, జనవరి 02(తీన్మార్ న్యూస్): యాచారం మండలం, మాల్ గ్రామంలో 6 గ్యారంటీలకు సంబంధించి గ్రామ సర్పంచ్ పడకంటి కవిత శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ముఖ్య అతిధిగా యాచారం తహశీల్దార్ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. మహిళలకు నెలకు 2500 రూపాయలు, 500 కు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ ఉచిత కరెంట్ వంటి అంశాల మీద తహశీల్దార్ వివరించారు. గ్రామ సర్పంచ్ పడకంటి కవిత శేఖర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ సభ ఉందని తెలుసుకొని గ్రామంలోని మహిళలు పురుషులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనందుకు గ్రామ సర్పంచ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ యొక్క కార్యక్రమం లో గ్రామపంచాయతీ కార్యదర్శి రాజు, ఎంపీటీసీ ఇషత్ సుభాని, ఉప సర్పంచ్ గోపాల్ వార్డ్ మెంబెర్స్ వరికుప్పల తిరుమలేష్, దేరంగుల కృష్ణ, అండెకర్ రవి, కానమోని సబిత, శంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోషల్ వర్కర్ గుండ్లపల్లి మురళి, గ్రామప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బాధిత రైతులకు ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలి

**- రైతుల మోటార్లు వైర్లు స్టార్టర్ డబ్బాలు దొంగల టార్గెట్**
**- కోడి కూసే లోపు గప్ చుప్‌గా దొంగతనాలు**
**- ఏడాదిలో రైతులకు నష్టం 50 లక్షలు**
**- అదనపు భారంతో లబోదిబోమంటోన్న రైతులు**
**- అన్నదాతలకు దొంగల బెడదతో నిద్రలేకుండా**
**- బహుజన సమాజ్ పార్టీ మహబూబ్నగర్ పార్లమెంట్ దేవరకద్ర ఇంచార్జ్ బసిరెడ్డి సంతోష్ రెడ్డి**



దేవరకద్ర ప్రతినిధి, జనవరి 02(తీన్మార్ న్యూస్): దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి బాధిత రైతులను ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని, దాదాపుగా దొంగలు 10 గ్రామాల రైతుల పొలాలలో మోటర్లు వైర్లు స్టార్టర్లు ఎత్తుకుపోవడంతో రైతులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారని బహుజన సమాజ్ పార్టీ మహబూబ్ నగర్ పార్లమెంట్ దేవరకద్ర ఇంచార్జ్ బసిరెడ్డి సంతోష్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా మదనాపురం మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలోని రైతుల మోటార్లు, వైర్లు, స్టార్టర్ డబ్బాలు టార్గెట్ చేసుకొని దొంగలు చోరీ చేస్తున్నారని, కటిక చీకట్లలోనూ బోర్ మోటార్స్ సామాన్లను ఎతికెళ్తున్నారని, మండలంలో ఇంత హల్ చల్ అధికారులు పట్టించుకోవడంలేదని బసిరెడ్డి సంతోష్ రెడ్డి విమర్శలు చేశారు. రాత్రి మొదలు కోడి కూసే లోపు గప్ చుప్‌గా దొంగలు తీసుకపోతున్నారని అన్నారు. లక్షలకు లక్షలు పోసి పంట బాగుకు కొన్న రైతులు ఘొళ్లుమంటున్నా అధికారులకు చలనం లేదని కోరారు. రైతులే దొంగల్ని పట్టించినా అధికారలు పట్టించుకోరు. పంటల సీజన్ మొదలు కావడంతో రైతులు పొలాలలో బోర్లు, బావులకు విద్యుత్ మోటార్లు బిగించి నారుమడ్లకు నీళ్లు పెట్టే క్రమంలో ఉన్నారు. ఇదే అదనుగా భావించిన దొంగలు రాత్రి సమయంలో సుమారుగా 50 లక్షలు పైగా మోటార్ల కేబుల్ వైర్లని దొంగిలించారని రైతులు కోరుతున్నార అన్నారు. ఒక్కొక్క రైతుకు సుమారుగా రూ.5000/- నష్టం జరుగుతుందని బాధిత రైతులు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నార తెలిపారు. సాగు సీజన్ కావడంతో బోరు, బావులను సిద్ధం చేసుకుంటున్న అన్నదాతలకు దొంగల బెడద నిద్రలేకుండా చేస్తుంది. దీంతో పొలాలకు నీళ్లు కట్టుకోలేక రైతులు ఆందోళన చెందుతున్నారు. ఒక్కో మోటారును బోరులోంచి బయటకు తీసి వైర్లు, చానెళ్లు బిగించి మళ్లీ దించేందుకు రూ.10 నుంచి రూ.15 వేల ఖర్చవుతుందని అన్నారు.

# ప్రజలందరూ ప్రజా పాలన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్యారంటీల గురించి అప్లికేషన్ చేసుకోవాలి

**- ప్రజాపాలన కార్యక్రమం నిరంతర ప్రక్రియ ఎవరు కూడా ఆందోళన చెందొద్దు**
**- సూగూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నరసింహ నాయుడు**



పెబ్బేరు, జనవరి 02(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మండలం, సూగూర్ గ్రామంలో ఈరోజు ప్రజాపాలన కార్యక్రమం మండల అధికార యంత్రాంగం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సూగూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నరసింహ నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది, మిగిలిన ఐదు పథకాలను దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమం గురించి ఎవరు ఆందోళన చెందుద్దని ఇది ఒక నిరంతర ప్రక్రియని ప్రజలకు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల వద్దకే పాలన అని ఉద్దేశాన్ని తీసుకొస్తుందని బారోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటస్వామి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీచ్చన్న యాదవ్, మండగిరి రాముడు, మండగిరి ఉషన్, బోయ్య శ్రీనివాసులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్ రావు సూచన**




భువనగిరి జిల్లా ప్రతినిధి, జనవరి 02(తీన్మార్ న్యూస్): ప్రజాపాలన కార్యక్రమాలలో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు ఉండాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఎ.భాస్కరరావు అధికారులకు సూచించారు. మంగళవారం నాడు ఆయన తుర్కపల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమం అమలు జరుగుతున్న తీరును, అన్ని కౌంటర్లు తిరిగి పరిశీలించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, అందరికి దరఖాస్తులు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ పథకాల ఉద్దేశ్యాలను, వాటి వివరాలను తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సుశీల, మండల స్పెషల్ ఆఫీసర్ శ్యాంసుందర్, తహాశీలుదారు దేశ్యా, గ్రామ సర్పంచ్ వనిత, వార్డు మెంబర్లు, టీము సభ్యులు పాల్గొన్నారు. అనంతరం భువనగిరి మున్సిపాలిటీ 14 వ వార్డులో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ ఎ.ఆంజనేయులు, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఎ.భాస్కరరావు, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, మున్సిపల్ కమీషనర్ నాగిరెడ్డి, ప్రజాప్రాతినిధులు, టీము మెంబర్లు పాల్గొన్నారు.

# వెలిమినేడు ఎంపీఎల్ కంపెనీ పై చర్యలు తీసుకోవాలి

**- ఎంపీటీసీ దేశ బోయిన స్వరూప నర్సింహా**





నల్లగొండ జిల్లా ప్రతినిధి, జనవరి 02(తీన్మార్ న్యూస్): చిట్యాల మండలం, వెలిమినేడు గ్రామంలోని ఎంపీఎల్ కంపెనీ పై చర్యలు తీసుకోవాలని ఎంపీటీసీ దేశ బోయిన స్వరూప నర్సింహా డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వెలిమినేడు గ్రామంలోని ఎంపిఎల్ కంపెనీ వారు ఇంతకుముందు డస్ట్ ను బొంగొనిచెర్వు స్మశాన వాటికలో పోసేవారు. ప్రస్తుతం జనవరి 19న కంపెనీ హియరింగ్ పై ప్రజాభిప్రాయ సేకరణ ఉందని పిట్టంపల్లిలోని పలు బావులలో పోస్తున్నారని ఆయన తెలిపారు. ఎంపీఎల్ కంపెనీ వల్ల వెలిమినేడుతో పాటు ఊర్లు ఆగమైతున్నాయని, దుమ్ముతో పంట పొలాలు నాశనమయ్యాయని తెలిపారు. బోర్లు వేస్తే నీరు నల్లగా, కెమికల్స్ గా వస్తుందని తెలిపారు. ఇంత జరుగుతున్నా





పాలకులకు పట్టకపోవడం దారుణమని ఆమె విమర్శించారు. వెంటనే అధికారులు ఎంపీఎల్ కంపెనీ విస్తరణను ఆపాలని వారు కోరారు.

# సంక్షేమ కార్యక్రమాలకు అందరూ భాగస్వామ్యం కావాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతు జెడెంగే**





భువనగిరి జిల్లా ప్రతినిధి, జనవరి 02(తీన్మార్ న్యూస్): అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలులో అందరూ భాగస్వామ్యులు కావాలని, జిల్లా ప్రగతికి కృషి చేయాలని జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే అన్నారు. మంగళవారం నాడు జిల్లా స్థానిక సంస్థల ఆదపు కలెక్టరు జి.వీరారెడ్డి, జిల్లా రెవిన్యూ అదనపు కలెకరు ఎ.భాస్కరరావు, జిల్లా అధికారులు, జిల్లా గజిటెడ్, నాన్ గజిటెడ్, రెవిన్యూ, తదితర ఉద్యోగ సంఘాల నాయకులు జిల్లా కలెక్టరును వారి ఛాంబర్లో కలిసి పూల మొక్కలు, బొకేలతో నూతన సంవత్సర శుభాకాంక్షలు అంద చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కేక్ కట్ చేశారు. ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు.

# ప్రతి ఒక్కరి నుండి దరఖాస్తు తీసుకోవాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి**





భువనగిరి జిల్లా ప్రతినిధి, జనవరి 02(తీన్మార్ న్యూస్): ప్రజాపాలన కార్యక్రమంలో ప్రతి ఒక్కరి దరఖాస్తు తీసుకోవడం జరుగుతుందని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి.వీరారెడ్డి అన్నారు. మంగళవారం నాడు ఆయన మోత్కురు మండలం సదర్శాపూర్ గ్రామంలో, అడ్డగూడూరు మండలం, కోటమర్రి గ్రామాలలో జరుగుతున్న ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాలను పరిశీలించారు. హెల్ప్ డిస్కులలో దరఖాస్తులను నింపే వివరాలను, కౌంటర్లను, రిజిష్టర్లను పరిశీలించారు. ఆరు గ్యారెంటీ పథకాలను దరఖాస్తులో టిక్ చేసే విధానంపై తగిన సూచలు చేశారు. దరఖాస్తుల స్వీకరణపై ఎలాంటి ఆందోళన వద్దని, ఈనెల 6 వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, అనంతరం కూడా తహశీలుదారు, ఎంపిడిఓ కార్యాలయాలలో స్వీకరించడం జరుగుతుందని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమాలలో తుంగతుర్తి నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ మాన్యా నాయక్, మండల స్పెషల్ ఆఫీసర్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంపద ప్రతి కుటుంబానికి చేరాలి

**- ప్రభుత్వ లక్ష్యం**
**- ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**



భువనగిరి జిల్లా ప్రతినిధి, జనవరి 02(తీన్మార్ న్యూస్): తెలంగాణ సంపద ప్రతి కుటుంబానికి చెందాలనేదే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు.మంగళవారం నాడు ఆత్మకూరు ఎం.మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద జరిగిన ప్రజాపాలన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రజల వద్ద నుండి ప్రజాపాలన దరఖాస్తులను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంపద ప్రతి కుటుంబానికి చెందాలనేదే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ఐదు గ్యారెంటీల పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతున్నదని, గత నెల 28 నుండి ఈ కార్యక్రమం ప్రారంభమైందని, ఈనెల 6 వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, మీరు ఏ పథకానికి అర్హులవుతారో పరిశీలించి ఆ పథకాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే రెండు గ్యారెంటీ పథకాలను అమలు చేయడం జరిగిందని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, అలాగే వైద్య ఖర్చులకు 5 లక్షలు సరిపోవని ఆరోగ్యశ్రీ



క్రింద పది లక్షలకు పెంచడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం నుండి పథకాలను అందించే బాధ్యత నాదని, వంద రోజులలో గ్యారెంటీలను అమలు చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో వుందని, అట్టడుగు వర్గాల వారిని అభివృద్ధిలోనికి తీసుకురావడం జరుగుతుందని అన్నారు. ఆత్మకూర్ ఎం. కోసం అహర్నిశలు కష్టపడతానని తెలియచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిసి కోసం 1050 బస్సులను శాంక్షన్ చేసిందని, యాదగిరిగుట్ట డిపోకు 15 నుండి 20 వరకు బస్సులు వచ్చేలా చూస్తామని, ఆరు గ్యారెంటీలు ప్రతి కుటుంబానికి చెందేలా చూస్తామని, ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూర్చడమే లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో తొలుత ప్రజాపాలన కార్యక్రమాన్ని ఉద్దేశ్యాన్ని తెలియచేసే ముఖ్యమంత్రి సందేశం చదివి వినిపించారు. జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి సి.హెచ్. కృష్ణారెడ్డి ప్రజాపాలన కార్యక్రమం ఉద్దేశాన్ని తెలియజేశారు. అభయ హస్తం కింద ఐదు గ్యారంటీ పథకాలకు సంబంధించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి ప్రతి దరఖాస్తుకు రసీదు ఇవ్వడం జరుగుతున్నదని, ప్రతి దరఖాస్తు వివరాలను కంప్యూటర్లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. హెల్ప్ డెస్క్ ద్వారా దరఖాస్తు నింపలేని వారికి సేవలందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రాజారాం, ఎంపిపి మంగమ్మ, జెడ్పీటీసీ నరేందర్ గుప్త, తహాశీల్దార్ పార్ధసింహారెడ్డి, ఎంపిడిఓ నిరంజన్, గ్రామ సర్పంచ్ నగేశ్, ఉప సర్పంచ్ నాగలక్ష్మి, వార్డు మెంబర్లు, అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వీరేశం సన్మానించిన గుండాల సతీష్ గౌడ్



రామన్నపేట, జనవరి 02(తీన్మార్ న్యూస్): రామన్నపేట మండలంలోని దుబ్బాక గ్రామానికి జిల్లా కాంగ్రెస్ నాయకుడు గుండాల సతీష్ గౌడ్ దంపతులు మంగళవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నూ ఘనంగా సన్మానించారు. దుబ్బాక గ్రామానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్నికి ముఖ్య అతిథిలుగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# రాజపేట మండలాన్ని అభివృద్ధిలో ముందు ఉంచుతా

**- విజయోత్సవలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**





రాజపేట, జనవరి 02(తీన్మార్ న్యూస్): ఆలేరు నియోజకవర్గంలో మారుమూల మండలమైన రాజాపేట ను అభివృద్ధి లో ముందు వరుసలో నుంచి అభివృద్ధి చేస్తానని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య మంగళవారం రాజాపేట లో ఏర్పాటు చేసిన విజయోత్సవ అభినందన సభలో పాల్గొని ప్రసంగించారు. మొదలుగా మండలంలోని పోలీస్ స్టేషన్ చౌరస్తాలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి విజయోత్సవ ర్యాలీనిహౌ డబ్బు చప్పులతో, బోనాలతో అంగరంగ వైభవంగా టపాసులు కాస్తూ జయజయ ధ్వనాల మధ్య పాము కుంట రోడ్ లోని ఎన్ కె కన్వెన్షన్ వరకు భారీగా ర్యాలీ నిర్వహించారు. నూతనంగా ఏర్పాటు చేసిన కేదార్ గౌడ్ ఫంక్షన్ హాల్ లో ప్రారంభించారు. అనంతరం ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన అభినందన సభలో పాల్గొని మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి, నా గెలుపు నకు సహకరించిన ప్రతి కార్యకర్తను, ప్రతి అభిమాని కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. ఎవరు అధైర్య పడద్దని కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని ప్రజలకు ప్రభుత్వ ఫలాలు అందే విధంగా కృషి చేయాలని తెలిపారు. ముఖ్యంగా ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజలకు చేరువ చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 48 రోజుల్లో రెండు గ్యారెంటీ పథకాలను అమలు చేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కిందని తెలిపారు. రారున్న పార్లమెంటు, స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభివృద్ధికి సైనికుల్లా పనిచేయాలని కోరారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి అవకాశాలు భవిష్యత్తులో మెండుగా ఉంటాయని తెలిపారు. అనంతరం రాజాపేట మండలంలోని నరసాపురం గ్రామస్తులు గొర్రె పిల్లను బహుకరించి గొంగడితో సన్మానించారు. అనంతరం వివిధ గ్రామాల నుండి వచ్చిన కాంగ్రెస్ నాయకులు ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు ఘనంగా సత్కరించారు.



# రాజాపేట లో ఎన్కె కన్వెన్షన్ హాల్ ను ప్రారంభించిన ప్రభుత్వ ప్రభుత్వ విప్





రాజపేట, జనవరి 02(తీన్మార్ న్యూస్): రాజపేట మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఎన్ కె కన్వెన్షన్ హాల్ ను మంగళవారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ కె కన్వెన్షన్ హాల్ యజమాని నమిల నరసమ్మ కేదారి దంపతులు కుటుంబ సభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను ఆహ్వానించారు. బీర్ల ఐలయ్యను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ కె కన్వెన్షన్ హాల్ కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలు, మండల ప్రజలు, బీర్ల ఫౌండేషన్ సభ్యులు, బీర్ల ఐలయ్య, బిర్లా శంకర్ బ్రదర్స్, అభిమానులు పలు కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# భారీగా పెరిగిన బియ్యం ధరలు.. క్వింటాలు రూ.6,200

హైదరాబాద్ జనవరి 2: నిన్నమొన్నటి వరకు వంటనూనెలు, కూరగాయల ధరలు సామాన్యులను భయపెడితే ఇప్పుడా జాబితాలోకి బియ్యం వచ్చి చేరాయి.



గతంలో ఎన్నడూ లేనంతగా బియ్యం ధరలు పెరుగుతుండడం కలవరపెడుతున్నది. నిన్నమొన్నటి వరకు కిలో బియ్యం రూ. 45 నుంచి రూ.50 మధ్య లభించగా ఇప్పుడా ధర ఏకంగా రూ. 60కి పెరిగింది. కొంచెం మంచి రకాలైతే రూ. 70 వరకు చెల్లించుకోవాల్సి వస్తున్నది. ప్రజలు ఎక్కువగా వినియోగించే సన్న రకాలైన బీపీటీ, హెచ్ఎంటీ, సోనామసూరి ధరలు సగటున క్వింటాలుకు రూ.1000 నుంచి రూ. 1500 వరకు పెరిగాయి. నిరుడు క్వింటాలు రూ. 4,500 నుంచి రూ. 5 వేల మధ్య లభించగా ఇప్పుడు ఏకంగా రూ. 6,200 వరకు పెరిగింది. ఇందులో పాతబియ్యం అయితే రూ.7,500 వరకు పలుకుతున్నది. హెచ్ఎంటీ, బీపీటీ కొత్త రకం బియ్యం ధర గతంలో క్వింటాలుకు రూ. 3,300 నుంచి రూ. 3,500 వరకు ఉండగా ఇప్పుడది రూ. 4,500కు చేరింది. మొత్తంగా బియ్యం ధరలు సగటున రూ. 1000 పెరిగాయి.

**తగ్గిన సన్నాల సాగు**

బియ్యం ధరల పెరుగుదలకు ఆయా రాష్ట్రాల్లో వరిసాగు తగ్గడం కూడా ఒక కారణమని చెప్తున్నారు. నిజానికి ఈ వానకాలంలో దేశవ్యాప్తంగా వరిసాగు పెరిగినప్పటికీ కొన్ని రాష్ట్రాల్లో మాత్రం వర్షాభావ పరిస్థితులకు తోడు, మరికొన్ని రాష్ట్రాల్లో వరదల కారణంగా భారీగా పంటనష్టం సంభవించింది. ఇది అంతిమంగా బియ్యం ధరపై ప్రభావం చూపిస్తున్నది. దీనికితోడు సన్నాల సాగు కూడా గణనీయంగా పడిపోయింది. ప్రతి ఏటా వానకాలంలో మొత్తం సాగులో 50 శాతం సన్నాలు ఉండగా, ఈసారి మాత్రం 30 శాతానికే పరిమితమైంది. తెలంగాణలో ఈ వానకాలంలో రికార్డుస్థాయిలో 65 లక్షల ఎకరాల్లో వరిసాగైంది. ఈ లెక్కన దాదాపు 1.40 కోట్ల టన్నుల ధాన్యం ఉత్పత్తి కావాల్సి ఉండగా పౌరసరఫరాల సంస్థ కొనుగోలులో ఇది 45 లక్షల టన్నులకే పరిమితమైంది. గతంలో ఎంతోకొంత సన్నాలు వచ్చేవి. ఈ సీజన్‌లో మాత్రం కేజీ బియ్యం కూడా కొనుగోలు కేంద్రాలకు రాలేదు. బియ్యం ధరలు అమాంతం పెరగడంతో సామాన్యుల బడ్జెట్‌కు చిల్లు పడుతున్నది.

**మరింత పెరిగే అవకాశం**

బియ్యానికి ప్రస్తుతం ఉన్న డిమాండ్‌ను మిల్లర్లు సొమ్ము చేసుకుంటున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. హైదరాబాద్‌లో సాధారణ రకం బియ్యం 25 కిలోల బస్తా ధర రూ. 180 నుంచి రూ. 250 చొప్పున పెరిగింది. ఈ లెక్కన గతంలో రూ.1200 ఉన్న 25 కిలోల బస్తా ధర ప్రస్తుతం రూ. 1,350 వరకు ఉంది. ఫైన్ క్వాలిటీ బియ్యమైతే రూ. 1,650–1,800 మధ్య పలుకుతున్నది. ఇదే పరిస్థితి కొనసాగితే ముమ్మందు ధరలు మరింత పెరగక తప్పని పరిస్థితి నెలకొంటుందని వ్యాపారులు చెప్తున్నారు.

# ఇందిరమ్మ రాజ్యం తోనే పేదలకు లబ్ధి

**- ప్రజా పాలనతో సంక్షేమ పథకాల అమలు**

**- దుబ్బాక లో ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభం**

**- ముఖ్య అతిథిగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**





రామన్నపేట, డిసెంబర్ 28(తీన్మార్ న్యూస్): ఇందిరమ్మ రాజ్యం తోనే ప్రజలకి లబ్ది చేకూరుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండల పరిధిలోని దుబ్బాక గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాంగ ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ సర్కార్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేసి తీరుతామని అన్నారు. కాంగ్రెస్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. సంవత్సర కాలంలో ఇచ్చే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నాహాలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ సర్కారుకు వెన్నుదన్నుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీల విజయలక్ష్మి దయాకర్, ఎంపీటీసీ మాదూరి జ్యోతి రామచంద్రరావు, జడ్పిటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, ఎంపీడీవో గాదె జలంధర్ రెడ్డి, గ్రామ కార్యదర్శి, సర్పంచ్ లు గుత్తా నర్సింహా రెడ్డి, ఎంపీటీసీ లు రెహాన్, బడుగు రమేష్, నాయకులు సిరిగిరెడ్డి మాల్లారెడ్డి, జినుకాల ప్రభాకర్, గోదాసు పృధ్వీ, అక్రమ్, జెళ్ల వెంకటేశం, గంగుల రాజిరెడ్డి, కడమంచి స్వామి, గుండాల నర్సింహా, గుండాల యాదయ్య, రమేష్, శేఖర్, రవి, ప్రవీణ్, వివిధ శాఖల అధికారులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# కల్వర్టు నిర్మాణమెప్పుడో?

**- మల్లన్నసాగర్ కాల్వ నిర్మాణం పూర్తి**

**- కల్వర్టు నిర్మించడం మరిచిన కాంట్రాక్టర్లు**

**- ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులు**

**- బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పిదాలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు**

**- నార్లాపూర్‌లో కల్వర్టు నిర్మించాలని గ్రామస్తుల వేడుకోలు**



నిజాంపేట: కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ కాల్వల ద్వారా నీటిని తరలించి చెరువులను, కుంటలను నింపి రైతులకు అందించాలనే ఉద్దేశంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాల్వల నిర్మాణం చేపట్టింది. నిజాంపేట మండలం నార్లాపూర్ గ్రామంలో కాల్వలు తీశారు. కల్వర్టులు నిర్మించడం మరిచారు. కాల్వల పనులు కూడా అక్కడక్కడా సగం పూర్తి చేసి వదిలేశారు. రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుతో రైతులకు ఎలాంటి ఉపయోగం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కల్వకుంట, వెంకటాపూర్, రజాక్‌పల్లి, నార్లాపూర్, పులిమామిడి గ్రామాల ప్రజలు, వందల కొద్ది వాహనాలు నిత్యం నడుస్తుంటాయి. మల్లన్నసాగర్ కాల్వపై కల్వర్టు నిర్మించక పోవడంతో రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యంగా పనులు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని పేర్కొంటున్నారు. పాలకులు, అధికారులు పర్యవేక్షించక పోవడంతో కాంట్రాక్టర్లు పనులను అసంపూర్తిగా వదిలేశారు. సకాలంలో బిల్లులు రాకపోవడంతో పనులు పూర్తి చేయలేకపోయామని కాంట్రాక్టర్లు పేర్కొంటున్నారు. గత ప్రభుత్వం తప్పిదాలతోనే కాల్వ పనులు పూర్తి చేయలేక పోతున్నామని అంటున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి నార్లాపూర్ గ్రామంలో మల్లన్నసాగర్ కాల్వపై కల్వర్టులు నిర్మించాలని వేడుకుంటున్నారు. కల్వర్టు నిర్మించాలి కాల్వ పనులు మొదలుపెట్టి దాదాపు మూడు సంవత్సరాలు దాటింది. ఈ దారిపై నిత్యం వందల కొద్ది వాహనాలు నడుస్తుంటాయి. రాత్రిపూట ప్రమాదాలు జరుగుతున్నాయి. కల్వర్టు నిర్మించాలని అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించినా ఏ మాత్రం పట్టించుకోవడం లేదు.మల్లన్నసాగర్ కాల్వపై కల్వర్టు నిర్మిస్తే ఇబ్బందులు తొలగి పోతాయి.

# నిజామాబాదులో కొకైన్ కలకలం.. ఇద్దరి అరెస్ట్

**వివరాలు వెల్లడించిన నిజామాబాద్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ జయరాం**

కంటేశ్వర్: నిజామాబాద్ జిల్లాలో తొలిసారి కోకైన్ తో పాటు ఎండీఎంఏ లాంటి మత్తు పదార్థాలు పోలీసులకు చిక్కాయి. ప్రధానంగా మెట్రోపాలిటన్ ప్రాంతాలకు పరిమితమైన డ్రగ్స్ నిజామాబాద్ లో పట్టుబడడం కలకలం రేపింది. సోమవారం నిజామాబాద్ డిప్యూటీ పోలీసు కమిషనర్ జయరాం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. గత నెల 31న నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి మండలం నడిపల్లి తండా వద్ద విశ్వసనీయ సమాచారం మేరకునిజామాబాద్ టాస్క్ ఫోర్స్ ఏసీపీ రాజశేఖర్ రాజు సిబ్బంది వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కోనసీమ జిల్లాకు చెందిన ద్వారంపూడి విక్రమ్, పల్నాడు జిల్లా చిలుకలూరి పేట మండల కేంద్రానికి చెందిన షేక్ ఖాజా మొయినుద్దీన్ అనే యువకులు కారులో ప్రయాణిస్తుండగా తనిఖీలు చేశారు. వారి వద్ద కారు డాష్ బోర్డులో 3 ప్లాస్టిక్ పాలితిన్ తెల్లటి కవర్లు వుండి మరొక ట్రాన్సురెంట్ ప్లాస్టిక్ కవర్లో తెల్లని కోన్ ఆకారంలో గల ముక్క, డిక్కీలో మూలకు మరో చిన్న ప్యాకెట్ లు ఉన్నాయి. వాటిని క్లూస్ టీం సిబ్బంది పరిశీలించి చూడగా 3 ప్లాస్టిక్ పాలితిన్ తెల్లటి కవర్ల యందు ఉన్నదానిని ఎండీఎంఏ అనే డ్రగ్, మరొక ప్యాకెట్ యందు కోను ఆకారంలో ఉన్న తెల్లటి ముద్దను కొకైన్ గా గుర్తించారు. అలాగే కారు వెనుక భాగంలో దొరికిన ప్యాకెట్ యందు గంజా పొడిగా గుర్తించడం జరిగింది. వాటిని బరువు తూయగా ఎండీఎంఏ డ్రగ్ 3.2 గ్రాములుగా, కొకైన్ ను 12.3 గ్రాములుగా, గంజా పౌడర్ 3.1 గ్రాములుగా ఉంది.ఇవన్నీ కూడా ఇద్దరు ఢిల్లీకి చెందిన రాహుల్ అనే వ్యక్తి ద్వారా ఢిల్లీ లోని మైక్ అనే వ్యక్తి నుండి తీసుకుని న్యూ ఇయర్ కోసం అతని స్నేహితులతో కలిసి తీసుకుందాం అని కారులో తెచ్చుకుంటున్నారని తెలుపగా, వారిని అదుపులోకి తీసుకుని విచారించినట్లు డీసీపీ తెలిపారు. వారి వద్ద నుంచి స్కోడా కారు, మత్తు పదార్థాలు, సెల్ ఫోన్లు సీజ్ చేశారు. పోలీసు కమిషనర్ కల్మేశ్వర్ ఆదేశాల మేరకు తొలిసారి జిల్లాలో డ్రగ్స్ పట్టుకోవడంలో నిజామాబాద్ ఏసీపీ కిరణ్ కుమార్, టాస్క్ ఫోర్స్ ఏసీపీ రాజశేఖర్ రాజు, ఇన్స్పెక్టర్లు అజయ్ బాబు, అంజయ్యతో పాటు వారి సిబ్బంది డిచ్పల్లి సిఐ కె.కృష్ణ, ఎస్. ఐ మహేష్, సిబ్బంధి రాము, సతీష్,రాజేశ్వర్, సర్దార్ సందీప్, సుధాకర్ లను అడిషనల్ డీసీపీ జయరాం అభినందించారు.

# శింగనమల చెరువు ఆయకట్టు ప్రశ్నార్థకం



శింగనమల: శింగనమల శ్రీరంగరాయని చెరువు ఆయకట్టు ప్రశ్నార్థకంగా మారింది. పంటల సాగుకు సరిపడా నీరు లేకపోవడమే ఇందుకు కారణం. అయిదు వేల ఎకరాల ఆయకట్టుకు ప్రస్తుతం చెరువులో ఉన్న నీరు సరిపడదు. ఈనెల చివరిలోగా నారుమళ్లు తయారు చేసుకోవాలి. సమయం సమీపిస్తున్నా.. అధికారులు, ప్రజాప్రతినిధులు ఆ దిశగా తీసుకుంటున్న చర్యలు శూన్యం. ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని అధికారులు చెబుతున్నారు. రైతులు మాత్రం వరి సాగు చేస్తామని స్పష్టం చేశారు. శింగనమల ఆయకట్టు రైతులకు ఇచ్చిన మాట మేరకు చెరువు స్థిరీకరణ(లోకలైజేషన్) చేశామని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి గత ఏడాది సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి ప్రచారం ఆర్భాటంగా చేశారు. మరువ కొమ్మ వద్ద స్థూపం కూడా నిర్మిస్తున్నారు. చెరువుకు నీరు ఎందుకు తీసుకురాలేక పోతున్నారో తెలియడం లేదని రైతులు వాపోతున్నారు. రెండేళ్లుగా హంద్రీనీవా నుంచి ఒక టీఎంసీ నీరు ఏటా వస్తుందని చెప్పారు. గత ఏడాది అధిక వర్షాల వల్ల సాగునీటి అవసరం రాలేదు. ప్రస్తుతం చెరువులో ఉన్న నీరు పంటకు సరిపోదు.

చెరువుకు రావాల్సిన ఒక టీఎంసీ నీరు వస్తే తప్ప పంటలు సాగు చేయలేని పరిస్థితి. ఆయకట్టు స్థిరీకరణ చేశామని చెబుతున్న వారు మాత్రం సాగునీరు ఈ ఏడాది రావని చెప్పారు. అంటే స్థిరీకరణ జరిగినట్టా? లేదా? అని రైతులు ప్రశ్నిస్తున్నారు. రాజకీయ లబ్ధి కోసమే జీవోలు తెచ్చారని విమర్శిస్తున్నారు. ఖరీఫ్ సాగు పేరుతో చెరువులో ఉన్న నీటిని వృథాగా వదిలేశారు. ఆయకట్టు కింద ఉన్న అయిదు వేల ఎకరాల్లో కేవలం 500 ఎకరాలు మాత్రమే సాగు చేశారు. వీటి కోసం చెరువు మూడు తూములను మూడు నెలలపాటు ఎత్తి వేశారు. దాదాపు 40శాతం నీరు బయటికి వెళ్లిపోయాయి. పంట సాగు చేయని రైతులు నీటి వృథా మంచిది కాదని చెప్పినా ఎవరు వినలేదు. ప్రస్తుతం పంటల సాగుకు నీరు లేక అవస్థలు పడాల్సి వస్తోంది. ఆరుతడి పంటల సాగుకు రైతులు విముఖత వ్యక్తం చేస్తున్నారు. వరి సాగు చేయాలనే దృఢ నిశ్చయంతో ఉన్నారు.

# చల్లూరు ప్రజా పాలన లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

రాజాపేట, జనవరి 02(తీన్మార్ న్యూస్): మండలంలోని చల్లూరు గ్రామంలో మంగళవారం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమములో భాగంగా ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్థానిక సర్పంచు వంచ వీర రెడ్డి, ఉప సర్పంచి బింగి శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారి పద్మావతి, జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ కృష్ణ రెడ్డి, తహశీల్దార్ దామోదర్, ఆర్ఐ లు ఎండి సలీం, రమేష్, యాదగిరిగుట్ట రూలర్ సీఐ సురేందర్ రెడ్డి, రాజాపేట ఎస్సై సుధాకర్ రెడ్డి, పంచాయతి కార్యదర్శులు, అంగన్ వాడి టీచర్లు, ఆశ కార్యకర్తలు, విఓఏ సభ్యులు, అందరూ పాల్గొన్నారు.



# ఇజ్రాయెల్‌కు ఎదురుదెబ్బలు

రఫా: ఇజ్రాయెల్ ఉక్కిబిక్కిరవుతోంది. ఒకవైపు భూతల దాడులు మొదలైనప్పటి నుంచి హమాస్ మిలిటెంట్ల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురవుతుండగా.. మరోవైపు అంతర్జాతీయ సమాజం క్రమంగా విచక్షణా రహిత దాడులను నిరసిస్తూ దూరమవుతోంది. ఈ ఘటనలు ఆ దేశానికి మింగుడుపడనివే. గాజాపై వైమానిక దాడుల విషయంలో ఇజ్రాయెల్‌ను అమెరికా అధ్యక్షుడు బైడెన్ మంగళవారం గట్టిగానే హెచ్చరించారు. పౌర మరణాలను తగ్గించకపోతే ప్రపంచ దేశాల మద్దతు కోల్పోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. ఉత్తర గాజాలో జరిగిన ఆకస్మిక దాడిలో 9 మంది ఇజ్రాయెల్ సైనికులు మరణించారు. మరోచోట ఒకరు మృతి చెందారు. దీంతో ఇప్పటిదాకా 115 మంది ఇజ్రాయెల్ సైనికులు యుద్ధంలో మరణించారు. భూతల దాడులు మొదలైనప్పటి నుంచి ఇప్పటిదాకా జరిగిన పోరాటంలో ఇజ్రాయెల్‌కు అతి పెద్ద దెబ్బ తగిలింది. మంగళవారం షెజాయాలో సైన్యంపై జరిగిన ఆకస్మిక దాడిలో ఇద్దరు కమాండర్లుసహా 9 మంది సైనికాధికారులు మృతి చెందారు. చనిపోయిన వారిలో గొలానీ బ్రిగేడ్ కమాండర్ల బృందం అధిపతి ఇజ్జాక్ బెన్ (44) ఉన్నారు. మిగిలిన వారిలో ఒక కర్నల్, కమాండర్లు, మేజర్ తదితరులున్నారు. యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇజ్రాయెల్‌కు గట్టిగా మద్దతు పలుకుతూ వస్తున్న అమెరికా మాట తీరులో మార్పు వస్తోంది. విచక్షణా రహిత బాంబు దాడులతో అంతర్జాతీయంగా మద్దతు కోల్పోవాల్సి వస్తుందని స్వయంగా అమెరికా అధ్యక్షుడే మంగళవారం ఇజ్రాయెల్‌ను హెచ్చరించారు. కాల్పుల విరమణ పాటించాలని ఐక్యరాజ్య సమితి డిమాండు చేసిన



కొద్ది గంటల వ్యవధిలోనే బైడెన్ స్పందించడం గమనార్హం. 'ఇజ్రాయెల్ తన భద్రత విషయంలో అమెరికాపై ఆధారపడొచ్చు. కానీ ఇప్పుడు అమెరికా కంటే కూడా మిగిలినవారి మద్దతు ఆ దేశానికుంది. ఐరోపా దేశాలన్నీ వెంట నిలుస్తున్నాయి. కానీ ఆ మద్దతును ఇజ్రాయెల్ క్రమంగా కోల్పోతోంది' అని బైడెన్ వ్యాఖ్యానించారు. ప్రధాని నెతన్యాహు దీనిని అర్థం చేసుకుంటారని అనుకుంటున్నానని, కానీ ఆ దేశ వార్ కేబినెట్ స్పందిస్తుందనుకోవడం లేదని పేర్కొన్నారు. ఇళ్లలోనే గాజా ప్రజలను ఉంచి దాడులు చేయడంద్వారా అణచివేయడాన్ని ఆపాలని సూచించారు. 2001 సెప్టెంబరు 11న తమపై తీవ్రవాద దాడి జరిగిన తర్వాత తాము అతిగా స్పందించి తప్పులు చేసినట్లుగా ఇప్పుడు ఇజ్రాయెల్ చేయొద్దని హితవు పలికారు.

## వసుంధర రాజే, శివరాజ్‌ల భవితవ్యం ఏంటి.?

# జేపీ నడ్డా ఆసక్తికర వ్యాఖ్యలు..



**న్యూఢిల్లీ:** రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లలో కొత్త భారతీయ జనతా పార్టీ కొత్త నాయకత్వాన్ని ప్రకటించింది. మధ్యప్రదేశ్‌లో మోహన్ యాదవ్‌ను, రాజస్థాన్‌లో భజన్‌లాల్ శర్మను, ఛత్తీస్‌గఢ్‌లో విష్ణు సాయిని పార్టీ ముఖ్యమంత్రి చేసింది.మూడు రాష్ట్రాల్లో కొత్త ముఖాల ఎన్నిక తర్వాత పాత నేతలు వసుంధర రాజే, శివరాజ్ సింగ్ చౌహాన్, రమణ్ సింగ్‌ల భవిష్యత్తుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తన భవిష్యత్ పాత్ర గురించి, పార్టీ ద్వారా కొత్త ముఖ్యమంత్రుల ఎంపిక ప్రక్రియ గురించి వివరించారు.ఈ విషయమై జేపీ నడ్డా మాట్లాడుతూ.. ముగ్గురు మాజీ సీఎంలు పార్టీ సీనియర్ నాయకులన్న జేపీ వారి స్థాయిలకు అనుగుణంగా వారి విధులు ఉంటాయన్నారు. పార్టీలో ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పించామన్నారు. సీనియర్ పదవులకే కాకుండా అట్టడుగు స్థాయిలో కూడా నాయకుడిని ఎంపిక చేసేందుకు తమ పార్టీ విస్తృతంగా పరిశోధన చేస్తుందని నడ్డా చెప్పుకొచ్చారు. కార్యకర్తలందరినీ పార్టీ నిశితంగా పరిశీలిస్తున్నారన్నారు. వారి బ్యాగ్రౌండ్‌తో పాటు వారు చేసే ప్రతీ పనిపై తమకు అవగాహన ఉంటుందన్నారు. ఇందు కోసం తమ పార్టీకి భారీ డేటా బ్యాంక్ ఉందన్న జేపీ, ఈ డేటాను ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తామని చెప్పుకొచ్చారు.ఇక ముఖ్యమంత్రి ఎంపిక విషయమై నడ్డా మాట్లాడుతూ.. ఎన్నికల తేదీలు ప్రకటించిన నాటి నుంచే ముఖ్యమంత్రి ఎంపిక ప్రక్రియ ప్రారంభమైంది. అభ్యర్థులకు టిక్కెట్లు ఇచ్చిన వెంటనే.. తమ నాయకుడు ఎవరనే దానిపై ప్రక్రియ ప్రారంభించామన్నారు. ఇది ఒక నిరంతర ప్రక్రియన్న జేపీ నడ్డా%ొా% ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత ఈ ట్రెండ్ జోరందుకుందన్నారు. ఈ విషయమై లోతైన సంప్రదింపులు ఉన్నాయన్న జేపీ.. కేబినెట్ ఎంపికకు కూడా ఇదే వర్తిస్తుందన్నారు.ఇదిలా ఉంటే మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అద్భుత ప్రదర్శన కనబరిచిన విషయం తెలిసిందే. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో బీజేపీ పార్టీ ప్రభుత్వాలను ఏర్పాటు చేసింది. మధ్యప్రదేశ్‌లో 163, రాజస్థాన్‌లో 115, ఛత్తీస్‌గఢ్‌లో 54 స్థానాల్లో బీజేపీ విజయం సాధించింది. మధ్యప్రదేశ్‌లో బీజేపీ తిరిగి ప్రభుత్వాన్ని చేజిక్కించుకోగా, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో కాంగ్రెస్‌ను అధికారానికి దూరం చేసింది.

## దేశంలో మరోసారి కరోనా అలజడి..

# భారీగా పెరుగుతోన్న కేసులు..

చైనాలో తాజాగా నమోదవుతోన్న న్యుమోనియా కేసులు ప్రపంచాన్ని మరోసారి భయపెడుతున్నాయి. న్యూమోనియా మరో పెను ముప్పుగా మారుతోన్న తరుణంలో.. కరోనా మహమ్మారి మరోసారి విజృంభిస్తోంది.తాజాగా నమోదవుతోన్న కొత్త కేసులు చూస్తుంటే ఇది నిజమేనని చెబుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఒక్కసారిగా కరోనా కేసులు పెరుగుతున్నాయి. సింగపూర్‌లో రోజుకు సగటున మూడు వేలకు పైగా కరోనా కేసులు నమోదవుతున్నాయి. ఆసుపత్రులు రోగులతో కిక్కిరిసిపోతున్నాయి. ఐసీయూలో చేరుతోన్న రోగుల సంఖ్య కూడా పెరుగుతోంది. ఇక భారత్‌లోనూ కోవిడ్ కేసులు పెరుగుతున్నాయి. ప్రస్తుతం దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య వెయ్యి దాటింది. రోజురోజుకీ యాక్టివ్ కేసులు పెరుగుతున్నాయి. కొన్ని వారాల క్రితం యాక్టివ్ కేసుల సంఖ్య 500 కంటే తక్కువ ఉండగా డిసెంబర్‌లో ఒక్కసారిగా కరోనా కేసులు పెరిగాయి.ఆరోగ్య మంత్రిత్వ శాఖ నివేదిక ప్రకారం.. ప్రస్తుతం దేశంలో మొత్తం 1185 యాక్టివ్ కేసులు ఉన్నాయి. కేవలం గడిచిన 24 గంటల్లోనే 237 కొత్త కేసులు నమోదయ్యాయి. దేశంలో అత్యధికంగా కేసులు కేరళలో నమోదయ్యాయి. అయితే రోగులకు తేలికపాటి లక్షణాలు కనిపించడం కాస్త ఉపశమనం కలిగించే అంశంగా చెప్పుకొచ్చారు. ఇదిలా ఉంటే దేశంలో కరోనా కేసులు ఒక్కసారిగా పెరగడంపై ఎపిడెమియాలిజిస్ట్ డాక్టర్ జుగల్ కిషోర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం దేశంలో పలు రాష్ట్రాల్లో ఇన్‌ఫ్లుఎంజా వైరస్ విస్తరిస్తోంది. ఈ వైరస్ కారణంగా ప్రజలు దగ్గు, జలుబు, తేలికపాటి జ్వరంతో బాధపడుతున్నారు. వీరు ఆసుపత్రులకు



వెళ్లే సమయంలో అక్కడ కోవిడ్ పరీక్షలు సైతం నిర్వహిస్తున్నారు. దీంతో పాజిటివ్ కేసులు వెలుగులోకి వస్తాయని చెప్పుకొచ్చారు. ఇక కేరళలో కేసులు పెరగడానికి ప్రధాన కారణం అక్కడ ఇప్పటికీ కోవిడ్ పరీక్షలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయన్నారు. కరోనా కేసులు సున్నాకు చేరుకోవడం అసాధ్యమన్న డాక్టర్ జుగల్.. కోవిడ్ శాశ్వతంగా ముగుస్తుందని అనుకోవద్దని చెప్పుకొచ్చారు. ఎప్పటికప్పుడు కేసులు వస్తూనే ఉంటాయి, కానీ ఇప్పుడు మునుపటిలా తీవ్రమైన ముప్పు ఉండదని భరోసా ఇచ్చారు. ఇదిలా ఉంటే ప్రపంచంలోని ఏ దేశంలో కూడా కోవిడ్ కొత్త వేరియంట్ గుర్తించలేదని డాక్టర్ దీపక్ సుమన్ తెలిపారు. అయితే మారుతోన్న వాతావారణం కారణంగా.. కరోనా కేసులు పెరుగుతూనే ఉన్నాయన్నారు. అందుకే ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధగా ఉండాలని, బహిరంగ ప్రదేశాల్లో మాస్క్‌ను ధరించడాన్ని ఇంకా కొనసాగించాలని చెబుతున్నారు.

# ఎంత ఒత్తిడి వచ్చినా.. వెనక్కి తగ్గేదే లేదు

టెల్‌అవీవ్: కాల్పుల విరమణకు అంగీకరించాల్సిందిగా అంతర్జాతీయంగా తమపై ఒత్తిడి పెరుగుతోందని, అయితే దాన్ని పట్టించుకోబోమని ఇజ్రాయెల్ స్పష్టం చేసింది.హమాస్ అంతమయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేసింది. ఇందుకు చాలా నెలలు పట్టొచ్చని.. అయినా వెనక్కి తగ్గేది లేదని తెలిపింది. ఐరోపా దేశాల్లో క్రమంగా ఇజ్రాయెల్‌కు మద్దతు తగ్గే అవకాశం ఉందని అమెరికా అధ్యక్షుడు బైడెన్ హెచ్చరించిన నేపథ్యంలో అధ్యక్షుడు బెంజమిన్ నెతన్యాహు కీలక ప్రకటన చేశారు. తమపై అంతర్జాతీయ ఒత్తిడి ఉందని అంగీకరించారు. అయితే హమాస్‌తో పోరు మాత్రం ఆపే ప్రసక్తి లేదని తెలిపారు. గురువారం అమెరికా జాతీయ భద్రతా సలహాదారుడు జేక్ సలివాన్ ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు, రక్షణమంత్రి గ్యాలంట్‌తో సమావేశమయ్యారు. ఇజ్రాయెల్-పాలస్తీనా మధ్య సమస్య శాశ్వత పరిష్కారానికి పశ్చిమ దేశాలు సూచిస్తున్న రెండు దేశాల ఫార్ములాను తాము అంగీకరించబోమని కూడా ఇజ్రాయెల్ తేల్చి చెప్పింది. పాలస్తీనియన్లు ఇజ్రాయెల్‌ను దేశంగానే పరిగణించరన్న విషయాన్ని ప్రపంచం తెలుసుకోవాలని పేర్కొంది.



ఉత్తర గాజాలో జరిగిన ఆకస్మిక దాడిలో 9 మంది ఇజ్రాయెల్ సైనికులు మరణించారు. మరోచోట ఒకరు మృతి చెందారు. దీంతో ఇప్పటిదాకా 115 మంది ఇజ్రాయెల్ సైనికులు యుద్ధంలో మరణించారు. భూతల దాడులు మొదలైనప్పటి నుంచి ఇప్పటిదాకా జరిగిన పోరాటంలో ఇజ్రాయెల్‌కు అతి పెద్ద దెబ్బ తగిలింది. మంగళవారం షెజాయాలో సైన్యంపై జరిగిన ఆకస్మిక దాడిలో ఇద్దరు కమాండర్లుసహా 9 మంది సైనికాధికారులు మృతి చెందారు

## ఆధార్ సర్వీస్ సెంటర్లకు హెచ్చరిక..

# అధికంగా వసూలు చేస్తే ఫైన్ పడుద్ది జాగ్రత్త!

ప్రతి భారతీయ పౌరుడికి గుర్తింపు ఆధార్ కార్డు. ఇది చాలా ముఖ్యమైన డాక్యుమెంట్. దీనిలో ఉండే వ్యక్తుల ప్రాథమిక సమాచారం ఆధారంగానే అన్ని ప్రభుత్వ పథకాలు పొందుకోగలరు.సాధారణంగా ఆధార్ కార్డులో వ్యక్తుల పేరు, పుట్టిన తేదీ, తండ్రి పేరు, చిరునామా ఉంటుంది. ఇవన్నీ సక్రమంగా ఉండాలి. ఏమాత్రం తేడా ఉన్నా సరిచేసుకోవాలి. అలాగే గత పదేళ్లలో ఒక్కసారి కూడా ఆధార్ కార్డులోని వివరాలు అప్ డేట్ చేసుకోకపోతే.. ప్రస్తుతం ఒకసారి కేవైసీ అప్ డేట్ చేసుకోవాలని ప్రభుత్వం సూచిస్తోంది. ఆధార్ కార్డులను నిర్వహించే భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ(యూఐడీఏఐ) కూడా ఇదే విషయాన్ని కార్డుదారులకు తెలియజేస్తోంది. ఇది తప్పనిసరిగా కాకపోయిన ఓ సారి ఆధార్ అప్ డేట్ చేసుకోవడం మంచిదని సూచిస్తోంది. పైగా డిసెంబర్ 14 వరకూ ఆధార్ అప్ డేట్ ఏదైనా ఉచితంగా చేసుకొనే వెసులుబాటు ఉంది. ఈ రోజు దాటితే ప్రతి సర్వీస్ కి కొంత చార్జీ వసూలు చేస్తారు. అయితే అది నిర్ధేశిత మొత్తంలోనే ఉంటుంది. అంతకు మించి వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని కేంద్రం హెచ్చరించింది. ఆధార్ సర్వీసులకు నిర్దేశిత మొత్తం కంటే అధికంగా వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కేంద్ర ప్రభుత్వం హెచ్చరించింది. ఈ విషయం తమ దృష్టికి వస్తే ఆపరేటర్ ను సస్పెండ్ చేయడంతో పాటు వారిని నియమించిన రిజిస్ట్రార్ కు రూ. 50వేల జరిమానా విధిస్తామని చెప్పింది. లోక్ సభలో అడిగిన ఓ ప్రశ్నకు ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ సహాయమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ ఈ మేరకు సమాధానం ఇచ్చారు. ఈ అంశంపై కార్డుదారులు ఎవరైనా ఫిర్యాదు చేయొచ్చని సూచించారు. అందుకోసం యూఐడీఏఐ కి మెయిల్ ద్వారా గానీ లేదా 1947




నంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయొచ్చని ఆయన వివరించారు. ప్రస్తుతం పుట్టిన వెంటనే ఆధార్ కార్డు కోసం అందరూ దరఖాస్తు చేస్తున్నారు. అయితే కొంత కాలం క్రితం ఆ పరిస్థితి లేదు. ఎప్పుడో ఆధార్ క్యాంపులో కార్డు తీసుకున్నారనుకోండి. ఈ మధ్యలో మీరు ఊరు మారినా, ప్రాంతం మారినా అప్పుడు మీరు కార్డులో అడ్రస్ కూడా మార్చుకోవాల్సి ఉంటుంది. ఎందుకంటే దీనిలో అడ్రస్ ఆధారంగానే పాన్ కార్డు, ఆధార్, పాస్ పోర్ట్ వంటి అనేక డాక్యుమెంట్లు మంజూరు అవుతాయి. అలాగే కార్డు తీసుకునే సమయంలో మీరు మీ ఫింగర్ ప్రింట్స్, ఐరిష్ వంటివి ఇస్తారు. ఎక్కువ ఏళ్లు గడిచిపోతే అవి సరిగా తీసుకోవు. అందుకే కనీసం పదేళ్లకు ఒకసారైనా డెమోగ్రాఫిక్స్((పేరు, డేట్ ఆఫ్ బర్త్, జెండర్, అడ్రస్) అప్ డేట్ చేసుకోవాలని యూఐడీఏఐ సూచిస్తోంది. దీని వల్ల కార్డుదారులకు ప్రయోజనం చేకూరుతుంది.

# మాస్క్ మళ్లొచ్చింది.. సింగపూర్‌లో షురూ!


కోవిడ్-19 వైరస్‌కు చెందిన కొత్త వేరియంట్ల కారణంగా శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లు వేగంగా వ్యాప్తి చెందుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆగ్నేయాసియాలోని పలు ప్రభుత్వాలు వైరస్ నియంత్రణకు తిరిగి పాత నిబంధనలు అమలుకోకి తీసుకురావాలని నిర్ణయించాయి. విమానాశ్రయాల్లో ప్రయాణికుల జ్వరాన్ని తనిఖీ చేయడానికి థర్మల్ స్కానర్‌లను తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చారు. ఫ్లూ, న్యుమోనియా, ఇతర శ్వాసకోశ వ్యాధులకు కారణమయ్యే కోవిడ్ వేరియంట్‌ల తరహాలోని పలు సూక్ష్మక్రిముల వ్యాప్తిని అరికట్టాలని వివిధ ప్రభుత్వాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. సింగపూర్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ వైరస్ నియంత్రణకు ముమ్మర చర్యలు చేపడుతోంది. జనాభాలో రోగనిరోధక శక్తి తగ్గడం, సంవత్సరాంతపు, పండుగ సీజన్లలో ప్రయాణాలు మొదలైనవి వైరస్ వ్యాప్తిని మరింతగా పెంచుతాయని సింగపూర్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆందోళన వ్యక్తం చేస్తోంది. కోవిడ్ -19 కేసులు పెరుగుతున్న దేశాలకు, లేదా ప్రాంతాలకు ప్రయాణికులను వెళ్లవద్దని ఇండోనేషియా ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఇండోనేషియన్లను అభ్యర్థించింది. కాగా గత వారం రోజుల్లో మలేషియాలో కోవిడ్ కేసులు దాదాపు రెట్టింపు అయ్యాయి. దీంతో ఇండోనేషియా అధికారులు కొన్ని సరిహద్దు పోస్టుల వద్ద థర్మల్ స్కానర్‌లను తిరిగి ఏర్పాటు చేశారు. ఫెర్రీ టెర్మినల్, జకార్తాలోని



అంతర్జాతీయ విమానాశ్రయంలో కోవిడ్ వైరస్ నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు.దక్షిణాసియాలోని పలు దేశాల్లో తిరిగి కోవిడ్ నియంత్రణ చర్యలు అమలవుతుండటంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మహమ్మారి విజృంభణ సమయంలో ఆసియాలో కఠినమైన నిబంధనలు అమలయ్యాయి. ఇటీవల సింగపూర్ ఉప ప్రధాని లారెన్స్ వాంగ్ తన ఫేస్‌బుక్ ఖాతాలో కోవిడ్-19 నియంత్రణకు ప్రభుత్వం కఠినమైన నిబంధనలను పునరుద్ధరించాలని చూస్తోందని ప్రకటించడంతో సింగపూర్‌వాసుల్లో భయాందోళనలు మొదలయ్యాయి.

# ఇజ్రాయెల్‌పై బైడెన్ అసంతృప్తి!





వాషింగ్టన్: గాజాలో పాలస్తీనియన్లపై ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న దండయాత్రను అమెరికా అధ్యక్షుడు బైడెన్ తొలిసారిగా తప్పుబట్టారు. బుధవారం వాషింగ్టన్‌లో నిధుల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఇజ్రాయెల్ యుద్ధరీతిపై బైడెన్ మాట్లాడారు. ఇజ్రాయెల్ భద్రత అనేది అమెరికాతో ముడిపడి ఉంది. ఇన్నాళ్లూ ఐరోపా సమాఖ్య, యూరప్ దేశాలూ ఇజ్రాయెల్‌కు మద్దతుగా నిలబడ్డాయి. కానీ ఇప్పుడా పరిస్థితి నెమ్మదిగా మారుతోంది. గాజాపై ఇజ్రాయెల్ చేస్తున్న విచక్షణారహిత బాంబుదాడులే ఇందుకు ప్రధాన కారణం. మరి ఈ విషయం ఆ దేశ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుకు తెలుసో తెలీదో. గాజావ్యాప్తంగా ఇళ్లలో ఉన్న సాధారణ ప్రజానీకాన్ని చిదిమేస్తూ భవనాలపై దారుణ బాంబింగ్ కొనసాగుతోంది. ఈ దాడుల పర్వం మరికొన్ని వారాలు, నెలలపాటు కొనసాగుతుందని ఇజ్రాయెల్ సైన్యాధికారులే చెబుతున్నారు. అమా యక పాలస్తీనియన్ల భద్రత ఇప్పుడు ప్రమాదంలో పడింది" అని ఇజ్రాయెల్ భీకర గగనతల, భూతల దాడులను బైడెన్ ఆక్షేపించారు. ఈ విషయమై అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సలీవాన్ ఈ వారమే ఇజ్రాయెల్‌లో పర్యటించి భారీ దాడులకు ఎప్పుడు చరమగీతం పాడుతారనే దానిపై ఒక హామీ తీసుకోనున్నారు. " 2001 సెప్టెంబర్ 11 దాడుల తర్వాత అమెరికా అఫ్గాని స్తాన్‌లో యుద్ధానికి దిగింది.అమెరికా చేసిన ఇలాంటి అతి 'స్పందన' తప్పిదాల నుంచి ఇజ్రాయెల్ ఏమీ నేర్చుకున్నట్లు కనిపించట్లేదు. ఇది ఇలాగే కొనసాగితే అంతర్జాతీయ మద్దతును ఇజ్రాయెల్ కోల్పోతుంది" అని బైడెన్ హెచ్చరించారు. బైడెన్ వ్యాఖ్యలపై హమాస్ సాయుధసంస్థ ప్రతినిధి బీరుట్ నగరంలో మాట్లాడారు. "ఈ యుద్ధ విపరి ణామాలు ఇజ్రాయెల్‌లో త్వరలోనే కనిపిస్తాయి. అమెరికాలో అధ్యక్ష ఎన్నికల తర్వాత శ్వేతసౌధంలో బైడెన్ సీటు గల్లంతవుతుంది" అని హమాస్ రాజకీయవిభాగం నేత ఒసామా హమ్దాన్ వ్యాఖ్యానించారు.

## హమాస్ చర్యల వల్లే మళ్లీ గాజాలో బాంబులు..

# ఆగ్రహం వ్యక్తం చేసిన అమెరికా

జెరూసలెం: ఇజ్రాయెల్-హమాస్ మధ్య సంధి గడువు ముగిసిపోవడంతో గాజాలో మళ్లీ బాంబులు పేలుతున్నాయి. కాల్పుల విరమణ కోసం కుదిరిన ఒప్పందం నిలిచిపోవడానికి హమాస్ చర్యలే కారణమని అమెరికా నిందించింది. ఒప్పందం నిబంధనలను హమాస్ ఉల్లంఘించడం వల్లే మళ్లీ పేలుళ్లు మొదలయ్యాయని అమెరికా విదేశాంగశాఖ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ అన్నారు. జెరూసలెంలో జరిగిన దాడిని, సంధి ముగియకముందే హమాస్ వైపు నుంచి రాకెట్లు దూసుకురావడాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ విరామం ఎందుకు ఆగిపోయిందో అందరూ అర్థం చేసుకోవడం ముఖ్యమన్నారు. 'కాల్పుల విరమణ గడువు ముగియడానికి ముందే హమాస్ దారుణమైన ఉగ్రదాడికి పాల్పడింది. ఆ ఘటనలో ముగ్గురు వ్యక్తులు మరణించారు. పలువురు గాయపడగా.. అందులో అమెరికన్లు ఉన్నారు. అంతేగాకుండా మిలిటెంట్లు రాకెట్లను పేల్చారు. ఈ ప్రాంతంలో శాంతి నెలకొనాలన్నదే అమెరికా ఉద్దేశం. బందీల విడుదలపైనే మా దృష్టంతా ఉంది. అలాగే ఇజ్రాయెల్‌కు, అక్టోబర్ 7 లాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆ దేశం చేసే ప్రయత్నాలకు మా మద్దతు ఎప్పటికీ ఉంటుందని ఇప్పటికే స్పష్టం చేశాం' అని తెలిపారు. అక్టోబర్ 24న ఇజ్రాయెల్-హమాస్ మధ్య గాజాలో కాల్పుల విరమణ, బందీల బదిలీ ఒప్పందం జరగడంతో వారం రోజుల పాటు దాడులు చోటుచేసుకోలేదు. తొలుత నాలుగు రోజులే ఒప్పందం చేసుకున్నప్పటికీ, అనంతరం బందీల విడుదల కోసం ఈ వ్యవధిని పెంచారు. సంధి ముగియకముందే హమాస్ వైపు నుంచి రాకెట్లు దూసుకురావడాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ విరామం




ఎందుకు ఆగిపోయిందో అందరూ అర్థం చేసుకోవడం ముఖ్యమన్నారు. 'కాల్పుల విరమణ గడువు ముగియడానికి ముందే హమాస్ దారుణమైన ఉగ్రదాడికి పాల్పడింది. ఆ ఘటనలో ముగ్గురు వ్యక్తులు మరణించారు. పలువురు గాయపడగా.. అందులో అమెరికన్లు ఉన్నారు. అంతేగాకుండా మిలిటెంట్లు రాకెట్లను పేల్చారు. ఈ గడువు శుక్రవారం ఉదయంతో ముగిసింది. కాల్పుల విరమణను ఇంకా కొన్నిరోజులపాటు కొనసాగించాలని అంతర్జాతీయ సమాజం నుంచి ఒత్తిడి వచ్చినప్పటికీ దాడులు మళ్లీ ప్రారంభమయ్యాయి. హమాస్ తొలుత ఒప్పందాన్ని ఉల్లంఘించిందని ఆరోపిస్తూ ఇజ్రాయెల్ వైమానిక, భూతల దాడులకు దిగింది. దీంతో బందీల విడుదల ఆగిపోయింది.

# పేరు ఘనం.. వసతి శూన్యం

## సమస్యల్లో ఇంటర్ మూల్యాంకన శిబిరం




కరీంనగర్: ఇంటర్ పరీక్షలు సమీపిస్తున్నాయి. ఫిబ్రవరిలో ప్రయోగ పరీక్షలు. మార్చిలో వార్షిక పరీక్షలు. ఆ నెలాఖరులో మూల్యాంకనం. ఇది అధికారులకు సమస్యగా మారింది. కారణం కావాల్సిన భవనం లేకపోవడం. రాష్ట్రంలో రెండో మూల్యాంకన కేంద్రం కరీంనగర్. అత్యధిక సబ్జెక్టులు ఇక్కడే దిద్దుతారు. ఆ మేరకు వస తులు లేవిక్కడ. మూడు చోట్ల మూల్యాంకనం చేస్తారు. ఇంటర్ బోర్డు అధిక వ్యయం చేయాల్సిన దుస్థితి. వాస్తవానికి ఉన్నతాధికారులు స్పందించి చొరవ తీసుకుంటే భవన నిర్మాణం జరిగే అవకాశముంది. అంతకుముందు ప్రస్తుతం వినియోగిస్తున్న కార్యాలయం ఇంటర్ బోర్డు పేరిట మోటేషన్ కావాల్సి ఉంది. ఇందుకు లేఖలు ఒక శాఖ నుంచి మరొక శాఖకు తిరుగుతూనే ఉన్నాయి. స్టేప్‌కార్ కార్యాలయాన్ని ఇంటర్ విద్యకు కేటా యించారు. అయితే ఆ స్థలం, భవనం టీసీఐఐసీ (పరిశ్రమల శాఖ) ఆధీనంలో ఉంది. 2017 నుంచి అక్కడ డీవీఈవో కార్యాలయం కొనసాగుతోంది. ఇందుకు ఇంటర్ బోర్డు ఆస్తి పన్ను చెల్లించాలి. నగర పాలక సంస్థ నుంచి కార్యాలయానికి చెల్లించాలని నోటీసులు అందాయి. ఆ మొత్తం ఇంటర్ బోర్డు కమిషనర్ మంజూరు చేయాల్సి ఉంది. వినియోగిస్తున్న భవనం ఇంటర్ బోర్డు పేరిట మోటేషన్ చేస్తే సంబంధిత నిధులు లభిస్తాయని బోర్డు స్పష్టం చేసింది. ఇదే విషయాన్ని డీఐఈవో కార్యాలయం నగర పాలక సంస్థ కమిషనర్‌కు లేఖ రాసింది. ఆ తర్వాత 2020 నుంచి మోటేషన్ కోసం కలెక్టర్‌కు లేఖలు రాశారు. 2022లో టీసీఐసీసీ జోనల్ మేనేజర్‌కు కలెక్టర్ నుంచి సిఫారసు వెళ్లింది. ఇదే విషయాన్ని జిల్లా అధికారులు పరిశ్రమల శాఖ మేనేజింగ్ డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. నేటికి సమస్య పరిష్కారం కాలేదు. పరిశ్రమల శాఖ మోటేషన్‌కు అనుమతిస్తే భవనం ఇంటర్ బోర్డు ఆధీనంలోకి వస్తుంది. అప్పుడు కావాల్సిన నిధుల మంజూరు చేయడంలో నగర పాలక సంస్థకు బకాయిపడ్డ రూ.5 లక్షలు చెల్లించేందుకు అవకాశం ఉంటుంది. మూల్యాంక శిబిరానికి అనువుగా ఇక్కడ భవన నిర్మాణానికి మార్గం సుగమమవుతుంది. ఇందుకు ఇంటర్ బోర్డు కూడా సానుకూలంగా ఉంది. జిల్లా కలెక్టర్‌తోపాటు పరిశ్రమల శాఖ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తే సమస్య పరిష్కారమవుతుందని ప్రధానాచార్యులు, అధ్యాపకులు అభిప్రాయపడుతున్నారు. పాత జిల్లా కేంద్రాల్లో మూల్యాంకనం జరుగుతుంది. రాష్ట్రంలో వరంగల్ మొదటి స్థానంలో ఉండగా, కరీంనగర్ శిబిరం రెండో స్థానం ఉంది. ఇక్కడే 5 లక్షలకు పైగా సమాధాన పత్రాల మూల్యాంకనం చేస్తారు. అన్ని సబ్జెక్టులు కలుపుకొని సుమారు 2 వేల మంది అధ్యాపకులు పలు విడతల్లో 30 రోజులపాటు శ్రమిస్తారు. ప్రభుత్వ కళాశాలల్లో సరిపడా వసతులు లేవు. వాస్తవానికి ఒకే చోట శిబిరం ఏర్పాటు చేయాలి. కానీ ఇక్కడ మూడు ఉన్నాయి. జిల్లా కేంద్రంలోని ముకరంపురలో ఇంటర్ విద్యా కార్యాలయం. దాని పక్కనే ప్రభుత్వ ఆర్ట్స్ జూనియర్ కళాశాల. కార్యాలయంలో కొన్ని సబ్జెక్టుల అధ్యాపకులు పేపర్లు దిద్దేవారు. అక్కడే స్ట్రాంగ్ రూంతోపాటు పర్యవేక్షణ జరిగేది. ఆర్ట్స్ కళాశాలలో 30 గదుల్లో గరిష్ఠ అంశాల మూల్యాంకనం కొనసాగేది. ఏటా మూడు విడతల్లో ఆయా సబ్జెక్టుల సమాధాన పత్రాలను అధ్యాపకులు దిద్దేవారు. అయితే ఇప్పుడవి లేకపోవడం సమస్యగా మారింది. స్మార్ట్‌సిటీలో భాగం గా ఆర్ట్స్ కళాశాలను కూల్చివేశారు. ఇప్పుడక్కడ పార్కు నిర్మిస్తున్నారు. అప్పటి కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ ఆర్ట్స్ కళాశాలకు ఇంటర్ విద్యా కార్యాలయం (ఆర్ఐవో) కేటాయించారు.

# మొక్కుబడిగా స్థాయీ సంఘాల సమావేశాలు

కరీంనగర్ :జిల్లాలోని వివిధ శాఖల్లో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి చర్చించి అవసరమైన సూచనలు, తీర్మానాలు చేసి జిల్లా పరిషత్‌కు పంపించేందుకు నిర్వహించే స్థాయీ సంఘ సమావేశాలు మొక్కుబడిగా జరుగుతున్నాయి. సభ్యుల గైర్హాజరుతో వాయిదా పడుతున్నాయి. మూడు నెలలకొకసారి జరిగేవి కూడా వాయిదా పడడం, పూర్తి స్థాయిలో జరగకపోవడం విమర్శలకు దారితీస్తోంది. గత సమావేశంలో ఏడింటిలో ఐదు మాత్రమే మొక్కుబడిగా నిర్వహించారు. వ్యవసాయం, సంక్షేమ విభాగాలవి వాయిదా పడ్డాయి. నేడు (సోమవారం) జరిగే సమావేశాలు పూర్తి స్థాయిలో జరుగుతాయా? లేదా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకటో స్థాయీ సంఘం పరిధిలో ఆర్థిక ప్రణాళిక విభాగాలుంటాయి. జిల్లా పరిషత్ నిధులు చేపట్టి పనుల ప్రణాళికపై చర్చిస్తారు. రెండో దాంట్లో గ్రామీణాభివృద్ధి, అనుబంధ విభాగాలపై సమీక్షిస్తారు. మూడో దాంట్లో వ్యవసాయం, అనుబంధ విభాగాలపై చర్చిస్తారు. నాలుగులో విద్య, వైద్యం ఉంటాయి. ఐదులో స్త్రీ, శిశు సంక్షేమ విభాగాల శాఖలు, ఆరు, ఏడులో చేపట్టిన పనులను వివరిస్తారు. ఈ సమావేశాలలో ఆయా శాఖలపై చర్చించి సూచనలు అవసరమైన తీర్మానాలు చేశారు. ఈ సమావేశాలు అన్నింటికి ఆయా శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరవుతారు. వ్యవసాయ స్థాయీ సంఘానికి వైస్ ఛైర్మన్ అధ్యక్షులుగా వ్యవహరించడం ఆనవాయితీ. సంక్షేమ విభాగాల కమిటీకి షెడ్యూల్ కులాల జడ్పీ సభ్యురాలిని ఎన్నుకుంటారు. మహిళా



సంక్షేమానికి మగువలు అధ్యక్షులుగా ఉంటారు. మిగిలిన నాలుగు కమిటీలకు జడ్పీ ఛైర్‌పర్సన్ అధ్యక్షత వహిస్తారు. కమిటీల్లో జడ్పీటీసీ సభ్యులు కో-ఆప్షన్ సభ్యులు శాసన సభ్యులుగా ఉంటారు. జిల్లా పరిషత్‌ల విభజన తర్వాత జిల్లాలు చిన్నవి కావడంతో ప్రతి కమిటీకి ఇద్దరు జడ్పీటీసీ సభ్యులు, ఎమ్మెల్యే లేదా ఎమ్మెల్సీ మొత్తం మీద ముగ్గురు నుంచి నలుగురు సభ్యులుగా ఉంటారు. వీరి సమక్షంలో సమావేశాలు జరుగుతాయి. సభ్యులు, అధ్యక్షత వహించాల్సిన ఛైర్మన్లు గైర్హాజరు కావడంతో చాలా సమావేశాలకు వాయిదా పడుతున్నాయి. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు కూడా హాజరు కావడంలేదు. కమలాకర్, జీవన్‌రెడ్డి, రసమయి బాలకిషన్, రవిశంకర్ ఒకసారి హాజరయ్యారు. కొందరు జిల్లా స్థాయి అధికారులు హాజరుకాక కింది స్థాయి వారిని పంపడంతో సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వారికి వ్యతిరేకంగా తీర్మానాలు చేస్తున్నారు.


# అంచనాలకు మించి వరి సాగు



కరీంనగర్ మంకమ్మతోట: ఈ యాసంగిలో సైతం జిల్లా రైతులు వరి సాగు వైపే అధికంగా మొగ్గు చూపారు. గతేడాది ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిం చింది. సందిగ్ధులో కొందరు ప్రత్యామ్నాయ పంటల వైపు వెళ్లారు. ఈసారి అలాంటి ప్రకట న ఏమి చేయకపోవడంతో అంచనాలకు మించి వరి సాగు చేస్తున్నారు. గత యాసంగి సీజన్‌లో జిల్లాలో 2,46,893 ఎకరాల్లో వరి సాగు విస్తీర్ణం నమోదైంది. ఈ యాసంగిలో 2,44,000 వరకు వరి విస్తీర్ణం ఉండవచ్చని జిల్లా వ్యవసాయ అధికారులు అంచనాలు తయారు చేశారు. కానీ అంతకు మించి 2,54,015 ఎకరాల్లో ఇప్పటికే వరి సాగు చేశారు. మరికొన్ని చోట్ల ఇప్పటికీ సాగుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. మొత్తంగా అధికారుల అంచనాలకు మించి ఇప్పటికే 7 వేల ఎకరాల వరకు పెరగగా, మరో పక్షం రోజుల్లో వేసే నాట్లతో కలిపి గతేడాదితో పోల్చితే పది వేల ఎకరాలు అధికంగా సాగయ్యే అవకాశముందని జిల్లా వ్యవసాయ అధికారులు అంచనా వేస్తున్నారు. గతేడాది మాదిరిగానే ఈ ఏడాది అధిక వర్షాలు పడడంతో జిల్లాలో భూగర్భ జలాలపై బెంగ లేదు. అంతేగాకుండా కాళేశ్వరం పంపులు తిరిగి పనిచేయడంతో కాలువల కింద పంటలు వేసుకునే వారందరిలో నీటి విడుదలపై భరోసా వచ్చింది. సాగుకు సరిపడా విద్యుత్తు సరఫరా విషయంలో కూడా పెద్దగా ఇబ్బందులుండవనే హామీతో రైతుల్లో సాగుపై మరింత భరోసా కల్గింది. గత రబీ సీజన్‌లో వచ్చిన వరి ధాన్యాన్ని మొత్తంగా ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయడంతో రైతుల్లో కొనుగోళ్లపై ఉన్న అపోహలు తొలిగిపోయినట్లు అయింది. అంతేగాకుండా ప్రపంచ మార్కెట్‌లో వరికి డిమాండ్ ఉండడంతో రబీ ధాన్యాన్ని ప్రైవేట్‌గా మిల్లర్లు సైతం పోటీపడి కొనుగోలు చేశారు. ఈ పరిణామాలు రైతుల్లో యాసంగి ధాన్యం కొనుగోళ్లపై నమ్మకాన్ని పెంచినట్లు అయింది. సంబంధిత వ్యవసాయ అధికారులు క్రాప్ బుకింగ్ ప్రక్రియ ద్వారా పంటల సాగు వివరాలను పకడ్బందీగా నమోదు చేస్తున్నారు. రైతుల వారీగా నీటి వసతి, అందుబాటులో ఉన్న వనరులు, మార్కెటింగ్ సదుపాయం తదితర వివరాలనూ నమోదు చేస్తున్నారు.

# పలు పట్టణాల్లోనూ యథేచ్ఛగా నీటి చౌర్యం

కొత్తగూడెం :ఉభయ జిల్లాల్లోని నగర, పురపాలకాల్లో వేసవిలో నీటి ఎద్దడి నిత్య సమస్యగా మారుతుంది. కొన్ని కాలనీలతో పాటు శివారు ప్రాంతాల్లో ఇళ్లకు అరకొరగా మంచినీరు సరఫరా అవుతుంది. కుళాయిలపై ఆధారపడే పేదలు తరచూ తమ ఆవేదనను అధికారులకు విన్నవిస్తున్నా పరిష్కారం దొరకడం లేదు. కొందరు పై ప్రాంతాల వారు కుళాయిలకు విద్యుత్తు మోటార్లు బిగిస్తూ నీళ్లు తోడేస్తున్నారు. కొత్తగూడెం, పాల్వంచ వంటి పట్టణాలకు చెంతనే కిన్నెరసాని తాగునీటి పథకం, ఆపై 'మిషన్‌భగీరథ' జలాలు సరఫరా అవుతున్నా దాహార్తి తీరని పరిస్థితులున్నాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఉభయ జిల్లాల్లోని పలు పట్టణాల్లోనూ నీటి చౌర్యం యథేచ్ఛగా జరుగుతోంది. వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో అధికారులు దీనికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉంది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మొత్తం 69,520 కుళాయిలు ఉన్నాయి.సగటున ప్రతి వందలో 15కుళాయిలకు నేరుగా విద్యుత్తు మోటార్లు బిగిస్తున్నారని అనధికారిక అంచనా. దీని ప్రకారం నీటిని తోడేస్తున్న కనెక్షన్లు సుమారు 10వేల వరకు ఉంటాయని తెలుస్తోంది. నీటి సరఫరా సమయంలో జలాలను లాగేస్తుండటంతో చివరి ప్రాంతాల వారికి సన్నటి ధారలే దిక్కుగా మారుతున్నాయి. ఎక్కువగా మురికివాడలు, దిగువ మధ్యతరగతి వారు నివాసం ఉంటున్న ప్రాంతాల్లో సమస్య ఉంది.కొందరు



తమ ఇళ్లలో బోర్లు ఉన్నా..ఉచితమే కదాని కుళాయి నీళ్లను తోడేస్తున్నారు. భారీ వాటర్ ట్యాంకులు నింపుకొంటున్నారు. నీటి చౌర్యంపై అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. సరఫరా సమయంలో వార్డుల్లో తనిఖీల నిర్వహణను పూర్తిగా మరిచారు. అక్రమ కుళాయిలనూ తొలగించే పరిస్థితి లేదు. ఫలితంగా పురపాలకంపైనా ప్రభావం పడుతోంది. కొందరు వ్యక్తులు స్థానిక పురపాలకాల సిబ్బంది సహకారంతోనే అక్రమంగా కనెక్షన్లు ఏర్పాటు చేసుకుని.. ఆపై మోటార్లు సైతం బిగించుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. ఇకనైనా ఈ సమస్యపై దృష్టిపెట్టి కఠిన చర్యలు తీసుకుంటేనే తాగునీటి వెతలు తప్పుతాయి.

# ఎండైనా.. వానైనా.. వరండాలోనే చదువులు

పుట్టపర్తి,:'తరగతి గదులు లేకపోవడంతో ఎండొచ్చినా.. వానొచ్చినా.. వరండాలోనే విద్యాభ్యాసం సాగిస్తున్నాం.. మా కష్టాలు చూడవా జగన్ మావయ్యా' అంటున్నారు పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ప్రశాంతిగ్రామ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు. ఇక్కడ మొత్తం 90 మంది పిల్లలు రోజూ పాఠశాలకు వస్తారు. వీరందరికీ కేవలం రెండే గదులు ఉన్నాయి. అన్ని తరగతుల వారికీ గది కేటాయించడం కష్టంగా మారడంతో కొందరు విద్యార్థులను ఇలా వరండాలో కూర్చోబెట్టి ఉపాధ్యాయులు చదువు చెబుతున్నారు. వర్షం పడితే పిల్లలు తడుస్తూనే చదువుకోవాలి. ఎండ వచ్చినా ఇలా ఆరుబయట కష్టాలు పడాల్సిందే. నాడు-నేడు కింద కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దుతామని, గొప్పలు చెబుతున్నారు కానీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. కనీస తరగతి గదులు లేకపోవడంతో విద్యార్థులు కష్టాలు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత పాలకులు, అధికారులు స్పందించి, అదనపు తరగతి గదులు నిర్మించాలని స్థానిక విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. నాడు-నేడు పథకంలో భాగంగా ఇక్కడ పాఠశాలకు భవనాన్ని కేటాయించలేదు. ఈ పథకం కింద ఇప్పటికే బెంచీలు, నేలపైన బండలు, కరెంటు పనులకుగాను రూ.6 లక్షలు ఖర్చు చేశారు. అయితే పాఠశాల



భవన నిర్మాణం మాత్రం జరగలేదు. పిల్లల కష్టాలను చూసి దీనికి ముగింపు పలకాలనే ఉద్దేశంతో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జగదీశ్ తన సొంత నిధులతో ఓ తాత్కాలిక గదిని నిర్మిస్తున్నారు. ఇందుకోసం రూ.లక్ష వరకూ ఖర్చయిందని తెలిపారు. దాదాపు పనులు పూర్తయ్యాయని, మరికొన్నిరోజుల్లో అందుబాటులోకి తెస్తానని చెప్పారు. ప్రధాన ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయ సిబ్బందికి ప్రత్యేక గదులు ఉండాలని, అవి లేకపోగా పిల్లలకు కూడా గది లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# బరితెగించిన ఇసుక మాఫియా

రాజమహేంద్రవరం,:రావులపాలెం పట్టణం: జాతీయ హరిత ట్రైబున్యల్ అనుమతులు లేవు.. డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం ఊబలంకలో రెండు వారాలుగా ఇసుక అక్రమ తవ్వకాలు సాగుతున్నాయి. ఈనెల 1 నుంచి ఆరు భారీ యంత్రాలతో తమిళనాడు వ్యక్తుల పర్యవేక్షణలో ఈ వ్యవహారం జరుగుతోంది. నిత్యం 300 వరకు లారీలపై ఇసుకను ఉభయ గోదావరి జిల్లాలతోపాటు, విశాఖ వైపు తరలిస్తున్నారు.

రోజూ రూ.30 లక్షల మేర లావాదేవీలు జరుగుతున్నాయని అంచనా. అంతా అధికార వైకాపా కనుసన్నల్లో సాగుతోంది. జొన్నాడ ఇసుక ర్యాంపులోనూ ఈ నెల 3 వరకు ఇసుక తవ్వకాలు జరిగాయి. ప్రస్తుతం పనులు ఆపినా నదిలో భారీ యంత్రాలు అలానే ఉన్నాయి. గోదావరిలో ఎక్కడపడితే అక్కడ భారీ గుంతలు తవ్వడం ప్రమాదకరం. వర్షాలు, వరదల వల్ల గోతుల్లోకి నీరు చేరి లోతు అంచనా వేయలేని పరిస్థితి. గతంలో ఊబలంకకు చెందిన ఇద్దరు యువకులు స్నానానికి వెళ్లి ఊబిలో దిగి మృత్యువాత పడిన ఘటనలున్నాయి. వరదల సమయంలో నదీ గమనం మారి లంక భూములు కోతకు గురవుతున్నాయి. గోదావరిలో భారీ యంత్రాలతో తవ్వకాలు చేయకూడదని జాతీయ హరిత ట్రైబ్యునల్ స్పష్టంగా చెప్పినా.. ఎక్కడా అమలవడం లేదు. నదీ పరిరక్షణ చట్టం ప్రకారం నది ఉపరితలానికి గరిష్ఠంగా మీటరుకు మించి తవ్వకూడదు. ఊబలంకలో ఉపరితలానికి 20 నుంచి 30 అడుగుల లోతులో తవ్వేస్తున్నారు. దిగువ నుంచి నీరు ఊరుతోంది. రీచ్‌లలో అనుమతులు ఉంటే ఏ పరిధిలో తవ్వకాలు చేయాలి? ఎన్ని క్యూబిక్ మీటర్ల వరకు తరలించాలనే అంశాలను నిర్ధారిస్తూ సరిహద్దు ప్రాంతాల్లో జెండాలు పాతుతారు. ఇక్కడ అదేమీ లేదు. గనులు, జలవనరులు, రెవెన్యూ, పోలీసు శాఖలు కట్టడి చేయకుండా ఏం చేస్తున్నాయనేది ప్రశ్న. ఇసుక తవ్వకాలకు సంబంధించి ప్రభుత్వంతో ఒప్పందం ముగిసినా జేసీ వెంచర్స్ పేరిట బిల్లులు ఇస్తూ దందా కొనసాగిస్తున్నారు. తవ్వకాలు, లోడింగ్, వేబ్రిడ్జి, నగదు వసూలు వంటివి తమిళనాడుకు చెందిన 10 మంది వ్యక్తుల పర్యవేక్షణలో సాగుతున్నాయి.

# రైతులతో మాట్లాడకుండానే ముగిసిన కేంద్ర బృందం పర్యటన

తిరుపతి:కాళంగి ఉప్పొంగింది. వరద పంట పొలాల్లో, జాతీయ రహదారిపై, పట్టణంలోనూ, గ్రామాల్లోకి ఎగబాకింది. తీవ్ర నష్టం జరిగింది. అన్నదాతలను కోలుకోలేని దెబ్బ తీసింది. రహదారులు ధ్వంసమయ్యాయి. చెరువులకు గండ్లు పడ్డాయి. పొలాల్లో ఇసుక మేటలు తేలాయి. ఈ పరిస్థితులను పరిశీలించేందుకు తుపాను ప్రభావిత ప్రాంతాలైన ఓజిలి, సూళ్లూరుపేట, తడ మండలాల్లో కేంద్ర బృందం పర్యటించి, క్షేత్రస్థాయిలోకి వెళ్లింది. అయితే రైతులతో మాట్లాడలేదు. అధికారులు ఇచ్చిన వివరాలు తీసుకున్నారు. దీంతో రైతులు నిరాశకు గురయ్యారు. సూళ్లూరుపేట, గూడూరు నియోజక వర్గాల్లో కేంద్ర బృందం సభ్యులు మీనా హుడా(అసిస్టెంట్ డైరెక్టర్, కేంద్ర విద్యుత్తు మంత్రిత్వశాఖ), రాకేష్‌కుమార్(పర్యవేక్షక ఇంజినీర్, రోడ్డు, రవాణా, రహదారుల మంత్రిత్వశాఖ)తోపాటు ఎమ్మెల్యేలు వరప్రసాద్‌రావు, కిలివేటి సంజీవయ్య, జిల్లా అధికారులు పర్యటించారు. కోట, వాకాడు మండలాల్లో పర్యటించిన బృందం సభ్యులు మధ్యాహ్నం ఓజిలి మండలానికి చేరుకుని అక్కడ ఫొటో గ్యాలరీని పరిశీలించారు. అక్కడి నుంచి నేరుగా సూళ్లూరుపేట సమీపాన పడమటికండ్రిగ పొలాల్లో దెబ్బతిన్న వరి పంటను పరిశీలించారు. అధికారులు వారికి వివరాలు తెలిపారు. కాళంగి వరదతో పొలాలు మునిగాయని వివరించారు. ఆపై కాదలూరు చెరువుకు పడిన గండిని పరిశీలించి, జల వనరులశాఖ ఇంజినీర్లను వివరాలు అడిగారు. అనంతరం పులివేంద్ర వద్ద పంట పొలాలను పరిశీలించి వెళ్లారు. బృంద సభ్యులకు ఎమ్మెల్యేలు నష్టాల



వివరాలను అందజేసి, నియోజకవర్గంలోని ప్రజలను ఆదుకోవాలని విన్నవించారు. బృంద సభ్యుల వెంట డీఆర్వో పెంచలకిషోర్, ఆర్డీవోలు కిరణకుమార్, చంద్రముని, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు. జిల్లాలో మిగ్‌జాం తుపాను ప్రభావంతో 496 గ్రామాల్లో 121 విద్యుత్తు నియంత్రికలు, 2218 స్తంభాలు దెబ్బతిన్నాయి. అలాగే ర.భ.శాఖ రోడ్లు 478 కిలోమీటర్లు, పంచాయతీరాజ్ 132 కిలోమీటర్లు, 618 చెరువులు, పురపాలక పరిధిలో 56 కిలోమీటర్ల రోడ్లు దెబ్బతిన్నాయి. పదివేల హెక్టార్లలో వరి పంట నీట మునిగింది. 2,408 హెక్టార్లలో ఇసుక మేటలు వేశాయి. ఉద్యాన పంటలు 665 హెక్టార్లు దెబ్బతింది. మత్స్యకారులకు చెందిన 500 బోట్లు ధ్వంసమయ్యాయి.

# ఆరు గ్యారెంటీ లకు దరఖాస్తు చేసుకోవాలి

పెద్దవంగర: ఆరు గ్యారెంటీ పథకాల కోసం అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య, జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్ అన్నారు. మండలంలోని ఉప్పెరగూడెం, పెద్దవంగర, చిన్నవంగర, చిట్యాల గ్రామాల్లో మంగళవారం ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, తహశీల్దార్ వీరంగటి మహేందర్ తో కలిసి ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజలు మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత, ఇతర సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాల్లో ఈ నెల 6 వరకు ప్రజాపాలన కార్యక్రమం కొనసాగుతుదని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ సత్యనారాయణ, ఆర్ఐ భూక్యా లష్కర్, పాలకుర్తి




దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, సర్పంచులు దుంపల జమున సమ్మయ్య, వెనుకదాసుల లక్ష్మీ శర్మ, జలగం లక్ష్మీ, రావుల శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ శ్రీరామ్ రాము, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్స్, వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలు గృహ నిర్బంధం

చండూరు: స్థానిక మున్సిపల్ కేంద్రంలోని అంగడిపేట లో రోడ్డులో ఉన్న ఓ వృద్ధురాలు మూడు నెలలుగా గృహ నిర్బంధంగా మారింది. తాను ఇంటి నుంచి బయటకు వెళ్ళాక నాన్న అవస్థలు పడుతుంది. వివరాల్లోకి వెళ్తే స్థానిక మున్సిపల్ కేంద్రంలోని తిరందాసు లక్ష్మమ్మ తన ఇంటి ముందు రెండు గజాల లోతు డ్రైనేజీ గుంత ఏర్పాటు చేశారు. మూడు నెలలు అయినా ఆ నిర్మాణం పూర్తి కాకపోవడంతో ఇంటి నుండి బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. తనకున్న ఒక కుమారుడు వ్యాపార రీత్యా హైదరాబాదులో స్థిరపడ్డాడు. దీంతో ఆమె రోజువారి నిత్యవసరులకు బయటికి వెళ్లాలంటే ఇంటి ముందు ఉన్న డ్రైనేజ్ గుంట వల్ల ఆమె నాన్న అవస్థలు పడుతుంది. దీంతో ఆమె ఎవరికి చెప్పుకోవాలో సతమతమవుతుంది. అప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వం 30 కోట్ల నిధులు విడుదల చేసింది. గుత్తేదారుడి



అలసత్వంతో నిర్మాణ పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది. దుకాణాల షాపుల ముందు డ్రైనేజ్ గుంతలు తొవ్వడంతో వినియోదారులు తమ షాపులోకి రావడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి నిర్మాణ పనులు త్వరగా చేపట్టాలని మున్సిపల్ ప్రజలు కోరుతున్నారు.

# రీఎంట్రీకి సిద్ధమవుతున్న ముంబై కెప్టెన్.. జిమ్‌లో కసరత్తులు



టీమిండియా ఆల్ రౌండర్, వచ్చే ఐపీఎల్ సీజన్ నుంచి ముంబై ఇండియన్స్ జట్టుకు సారథిగా వ్యవహరించనున్న హార్ధిక్ పాండ్యా రీఎంట్రీ కోసం సిద్ధమవుతున్నాడు.

గతేడాది అక్టోబర్ నవంబర్‌లో భారత్ వేదికగానే జరిగిన వన్డే ప్రపంచకప్‌లో భాగంగా బంగ్లాదేశ్‌తో పూణేలో జరిగిన మ్యాచ్‌లో పాండ్యా గాయపడ్డాడు. వరల్డ్ కప్‌లో గాయం అనంతరం క్రికెట్‌కు దూరమైన పాండ్యా.. తర్వాత ఆస్ట్రేలియాతో పాటు దక్షిణాఫ్రికాలతో జరిగిన టీ20 సిరీస్‌లకూ దూరమయ్యాడు. త్వరలో అఫ్గానిస్తాన్‌తో జరుగబోయే టీ20 సిరీస్ లోనూ అతడు ఆడటం అనుమానమే అని ఇదివరకే బీసీసీఐ ప్రతినిధులు తేల్చి చెప్పారు. అయితే మార్చిలో మొదలుకాబోయే ఐపీఎల్ 17వ సీజన్ వరకైనా పాండ్యా రీఎంట్రీ ఇస్తాడని తెలుస్తోంది.

హార్ధిక్ పాండ్యా తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో జిమ్‌లో కసరత్తులు చేస్తున్న వీడియోను పోస్ట్ చేశాడు. వీడియోను పోస్ట్ చేస్తూ పాండ్యా 'ప్రోగ్రెస్, ఎవ్రీడే' అని క్యాప్షన్ పెట్టాడు. వాస్తవానికి పాండ్యా అఫ్గానిస్తాన్ సిరీస్ వరకే తిరిగి జట్టుతో చేరతాడని గతంలో వార్తలు వచ్చినా జూన్‌లో టీ20 వరల్డ్ కప్ ఉన్న నేపథ్యంలో అతడు పూర్తిస్థాయి ఫిట్‌నెస్ సాధించిన తర్వాతే రీఎంట్రీ ఇస్తే బాగుంటుందని బీసీసీఐ భావిస్తోంది. ఐపీఎల్ వరకు కూడా అతడు పూర్తి స్థాయిలో కోలుకుంటాడో లేదోననేది అనుమానంగానే ఉంది.

# ప్రతి ఏడాది తొలి టెస్టులో కోహ్లీ ఎలా ఆడాడు..?

## కేప్‌టౌన్‌లో మెరిసేనా..?



దక్షిణాఫ్రికా పర్యటనలో ఉన్న భారత జట్టు బుధవారం నుంచి సఫారీలతో కీలకమైన రెండో టెస్టులో తలపడనుంది. సెంచూరియన్ వేదికగా ఇటీవలే ముగిసిన తొలి టెస్టులో ఓడిన మెన్ ఇన్ బ్లూ..

రెండో టెస్టు ఓడినా, డ్రా చేసుకున్నా సిరీస్ కోల్పోయే ప్రమాదమున్న నేపథ్యంలో ఈ మ్యాచ్‌లో గెలవడం భారత్‌కు అత్యావశ్యకం. తొలి టెస్టులో బ్యాటింగ్ వైఫల్యంతో మ్యాచ్ కోల్పోయిన భారత్.. రెండో టెస్టులో అయినా ఆ లోపాన్ని సరిదిద్దుకోవాలని భావిస్తున్నది. ఈ క్రమంలోనే టీమిండియా బ్యాటింగ్‌కు వెన్నెముకగా ఉన్న కోహ్లీపైనా భారత్ భారీ ఆశలు పెట్టుకుంది.

సఫారీలతో ఆడబోయేది రెండో టెస్టు అయినప్పటికీ ఈ ఏడాది భారత్‌కు కేప్‌టౌన్ వేదికగా జరుగబోయేది తొలి టెస్టు. మరి ప్రతి ఏడాది తాను ఆడిన తొలి టెస్టులో కోహ్లీ ఎలా ఆడాడు..? ఆరంభాలు అదరగొట్టాడా..? లేక విఫలమయ్యాడా..? అన్నది ఇక్కడ చూద్దాం. 2011లో టెస్టులలో ఎంట్రీ ఇచ్చిన కోహ్లీ.. 2012 నుంచి 2023 దాకా జరిగిన మ్యాచ్‌లలో ప్రదర్శనలు కింది విధంగా ఉన్నాయి.

- 2012లో సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టులో కోహ్లీ చేసిన పరుగులు 23, 9.
- 2013లో చెన్నై వేదికగా ఆస్ట్రేలియాతో మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీ (107).. రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు రాలేదు.
- 2014లో ఆక్లాండ్ వేదికగా న్యూజిలాండ్‌తో మ్యాచ్.. 4,67 పరుగులు చేశాడు.
- 2015లో సిడ్నీ వేదికగా ఆసీస్‌తో మ్యాచ్.. 147, 46 రన్స్ చేశాడు.
- 2016లో నార్త్ సౌండ్ వేదికగా విండీస్‌తో మ్యాచ్.. తొలి ఇన్నింగ్స్‌లో 200, రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేయలేదు.
- 2017లో హైదరాబాద్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో 204, 38 పరుగులు సాధించాడు.
- 2018లో కేప్‌టౌన్ వేదికగా దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌లో 5, 28 రన్స్.
- 2019లో సిడ్నీలో ఆసీస్‌తో మ్యాచ్.. తొలి ఇన్నింగ్స్‌లో 23 రన్స్
- 2020లో వెల్లింగ్టన్‌లో న్యూజిలాండ్‌తో పోరులో 2, 19 పరుగులు మాత్రమే చేశాడు.
- 2021లో చెన్నై వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 11, 72 రన్స్.
- 2022లో కేప్‌టౌన్ వేదికగా దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌లో 79, 29 పరుగులు సాధించాడు.
- 2023లో నాగ్‌పూర్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో 12 రన్స్. రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు రాలేదు.
- 2018, 2022లలో కేప్‌టౌన్ వేదికగానే సౌతాఫ్రికాతో మ్యాచ్‌లు ఆడిన కోహ్లీ.. రెండు టెస్టులలో (5, 28, 79, 29) 141 పరుగులు చేశాడు. మరి రేపు కూడా కేప్‌టౌన్ లోనే కోహ్లీ ఈ ఏడాది ఫస్ట్ టెస్టు ఆడనున్నాడు. ఈ మ్యాచ్‌లో విరాట్ ఎలా ఆడతాడనేది ఆసక్తికరంగా మారింది..

# లిచ్‌ఫీల్డ్ సెంచరీ.. భారత్ ముందు భారీ లక్ష్యం నిలిపిన ఆసీస్



భారత్ – ఆస్ట్రేలియా మహిళల జట్ల మధ్య ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా జరుగుతున్న మూడో వన్డేలో ఆసీస్ భారీ స్కోరు చేసింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆస్ట్రేలియా..

నిర్ణీత 50 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 338 పరుగుల భారీ స్కోరు చేసింది. యువ ఓపెనర్ ఫోబె లిచ్‌ఫీల్డ్ (125 బంతుల్లో 119, 16 ఫోర్లు, 1 సిక్సర్), కెప్టెన్ అలిస్సా హీలి (85 బంతుల్లో 82, 4 ఫోర్లు, 3 సిక్సర్లు) తొలి వికెట్‌కు ఏకంగా 189 పరుగులు జోడించడంతో ఆ జట్టు భారత్ ముందు భారీ లక్ష్యాన్ని నిలిపింది.

ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆసీస్‌కు ఓపెనర్లే అదిరిపోయే ఆరంభాన్నిచ్చారు. ఇదివరకే రెండు వన్డేలను గెలిచి సిరీస్‌ను చేజిక్కించుకున్న కంగారూలు ఈ మ్యాచ్‌లో మరింత రెచ్చిపోయి ఆడారు. భారత సారథి హర్మన్‌ప్రీత్ కౌర్ బౌలర్లను మార్చి మార్చి ప్రయోగించినా ఈ ఇద్దరూ వికెట్ కోల్పోలేదు. భారీ భాగస్వామ్యం తర్వాత ఈ జోడీని ఎట్టకేలకు పూజా వస్త్రకార్ విడదీసింది. ఆ తర్వాత వచ్చిన ఎలీస్ పెర్రీ (16), బెత్ మూనీ (3), తహిలా మెక్‌గ్రాత్(0) లు విఫలమయ్యారు. ఈ సిరీస్‌లో ఇదివరకే రెండు అర్ధ సెంచరీలు చేసిన లిచ్‌ఫీల్డ్.. ఈ మ్యాచ్‌లో 109 బంతుల్లో సెంచరీ పూర్తిచేసింది. వన్డేలలో ఆమెకు ఇది రెండో శతకం. దీప్తి శర్మ ఆమెను పెవిలియన్‌కు పంపంది. ఆఖర్లో అన్నాబెల్ సదర్లాండ్ (23), అలానా కింగ్ (14 బంతుల్లో 26 నాటౌట్, 1 ఫోర్, 3 సిక్సర్లు) ధాటిగా ఆడటంతో ఆసీస్ 330 ప్లస్ టార్గెట్‌ను భారత్ ముందు నిలపగలిగింది. భారత బౌలర్లలో శ్రేయాంక పాటిల్ మూడు వికెట్లు తీయగా అమన్‌జ్యోత్ కౌర్ రెండు వికెట్లు తీసింది.

# ల్యాగుల్లేవ్.. అన్నీ లీగులే.. ఏడాదంతా పొట్టి క్రికెట్ జాతర




గతేడాది మాదిరిగానే 2024లో కూడా క్రికెట్ అభిమానులకు 'పొట్టి క్రికెట్' వినోదాన్ని పంచనున్నది. టెస్టులు, వన్డేలతో పోలిస్తే నాలుగు గంటల్లోనే ముగిసే టీ20 క్రికెట్ విస్తృతి పెరిగిన నేపథ్యంలో క్రికెట్ ఆడే ప్రతి దేశం ఫ్రాంచైజీ క్రికెట్‌కు అధిక ప్రాధాన్యమిస్తోంది.

భారీ స్థాయిలో జరిగే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్), బిగ్ బాష్ లీగ్ (బీబీఎల్)తో పాటు టీ20 వరల్డ్ కప్‌లు క్రికెట్ ఫ్యాన్స్‌ను అలరించనున్నాయి. ఈ ఏడాది వివిధ దేశాలలో జరుగబోయే టీ20 క్రికెట్ లీగ్‌ల వివరాలు ఇక్కడ చూద్దాం.

2024 ప్రారంభానికి ముందే బిగ్ బాష్ లీగ్ మొదలుకాగా ఈ నెల పూర్తయ్యేదాకా ఈ సీజన్ నడుస్తోంది. ఇక జనవరి 9 నుంచి ఫిబ్రవరి 10 దాకా సౌతాఫ్రికా వేదికగా ఎస్ఎ20 మొదలుకాబోతుంది. ఈ ఏడాది మొదలయ్యే తొలి టీ20 క్రికెట్ లీగ్ ఇదే. దీని తర్వాత ఇంటర్నేషనల్ లీగ్ టీ20, బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్, పాకిస్తాన్ సూపర్ లీగ్, ఇండియన్ ప్రీమియర్ లీగ్‌తో క్రికెట్ అభిమానులు బిజీబిజీగా గడపనున్నారు.

- ఎస్ఎ20 – జనవరి 9 నుంచి ఫిబ్రవరి 10 దాకా.. దక్షిణాఫ్రికాలో..
- ఇంటర్నేషనల్ లీగ్ టీ20 – జనవరి 19 నుంచి ఫిబ్రవరి 17 దాకా.. యూఏఈలో..
- బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ (బీపీఎల్) –జనవరి 19 నుంచి మార్చి 1 దాకా.. బంగ్లాదేశ్‌లో..
- పాకిస్తాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్) – ఫిబ్రవరి 13 నుంచి మార్చి 19 దాకా.. పాకిస్తాన్‌లో..
- ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) – మార్చి 26 నుంచి మే 26 దాకా.. (అధికారికంగా తేదీలు ప్రకటించలేదు).. భారత్‌లో..
- వైటాలిటీ బ్లాస్ట్ – మే 30 నుంచి సెప్టెంబర్ 14 దాకా.. ఇంగ్లండ్‌లో
- టీ20 వరల్డ్ కప్ – జూన్ 4 నుంచి జూన్ 30 దాకా.. వెస్టిండీస్, అమెరికాలో..
- మేజర్ క్రికెట్ లీగ్ (ఎంఎల్‌సీ).. జులైలో.. అమెరికాలో..
- ద హండ్రెడ్ లీగ్ – ఆగస్టులో.. ఇంగ్లండ్
- కరేబియన్ ప్రీమియర్ లీగ్ (సీపీఎల్) – ఆగస్టు నుంచి సెప్టెంబర్ దాకా.. వెస్టిండీస్‌లో..
- టీ10 లీగ్.. అక్టోబర్‌లో.. యూఏఈలో..
- బిగ్ బాష్ లీగ్ (బీబీఎల్).. డిసెంబర్–జనవరి.. ఆస్ట్రేలియాలో..

# ప్రపంచ క్రికెట్‌లో తొలి హ్యాట్రిక్ నమోదైంది ఇవాళే

## ఆ బౌలర్ ఎవరో తెలుసా..?



సుదీర్ఘ చరిత్ర ఉన్న క్రికెట్‌లో రికార్డులకు కొదవలేదు. వేలాది మంది క్రికెటర్లు ఎందరో తమ పేరు మీద వందలాది రికార్డులను నమోదుచేసుకున్నారు.

వేలాది పరుగులు చేసిన బ్యాటర్లు.. వందలాది వికెట్లు తీసిన బౌలర్లు.. లెక్కకుమిక్కిలి క్యాచ్‌లను పట్టిన ఫీల్డర్లు.. ఇలా ఎన్ని రికార్డులున్నా ఒక మ్యాచ్‌లో బౌలర్ 'హ్యాట్రిక్' తీస్తే దానికుండే ప్రత్యేకతే వేరు. చాలా తక్కువ సందర్భాలలో మాత్రమే నమోదయ్యే ఈ ఘనతను దక్కించుకున్న బౌలర్లు కూడా తక్కువమందే ఉంటారు. మరి అంతర్జాతీయ క్రికెట్‌లో మొట్టమొదటిసారిగా వరుసగా మూడు వికెట్లు తీసి 'హ్యాట్రిక్' నెలకొల్పిన ఆటగాడు ఎవరో తెలుసా..? ఆస్ట్రేలియా దిగ్గజం ఫ్రెడరిక్ స్పోఫోర్త్ పేరిట ఆ ఘనత ఉంది. అంతర్జాతీయ క్రికెట్‌లో తొలి హ్యాట్రిక్ నమోదైంది జనవరి 2వ తేదీనే కావడం గమనార్హం. ఆరు అడుగుల మూడు అంగుళాల ఎత్తు ఉండే ఫ్రెడరిక్.. 1879 జనవరి 2న ఇంగ్లండ్ – ఆస్ట్రేలియా మధ్య మెల్‌బోర్న్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఈ ఘనత సాధించాడు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన ఇంగ్లండ్‌కు ఆరంభ ఓవర్లలోనే ఫ్రెడరిక్ చుక్కలు చూపెట్టాడు. వెమోన్ రాయల్, ఫ్రాన్సిస్ మెకిన్నన్, టామ్ ఎమ్మెట్‌లను ఔట్ చేసి తొలి హ్యాట్రిక్ సాధించాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఫ్రెడరిక్.. 25 ఓవర్లు బౌలింగ్ చేసి 48 పరుగులే ఇచ్చి ఏకంగా ఆరు వికెట్లు తీశాడు. రెండో ఇన్నింగ్స్‌లో ఫ్రెడరిక్ మరింత చెలరేగాడు. సెకండ్ ఇన్నింగ్స్‌లో 35 ఓవర్లు వేసి ఏడు వికెట్లు పడగొట్టాడు. మొత్తంగా ఈ మ్యాచ్‌లో 13 వికెట్లు పడగొట్టి ఆసీస్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఆస్ట్రేలియాకు టెస్టులలో ఇంగ్లండ్‌పై ఇదే తొలి సిరీస్ విజయం. ఫ్రెడరిక్ తన కెరీర్‌లో ఆడింది తక్కువ మ్యాచ్‌లే అయినా అరుదైన రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. 1877-1887 వరకు 10 ఏండ్ల పాటు క్రికెటింగ్ కెరీర్‌లో 18 టెస్టులు ఆడాడు. 18 టెస్టులలో 94 వికెట్లు పడగొట్టాడు. ఇందులో ఐదు వికెట్ల ఘనత ఏడుసార్లు ఉండగా మ్యాచ్‌లో పది వికెట్లు నాలుగు సార్లు తీశాడు. 1926లో చనిపోయిన ఆయన ఆస్ట్రేలియా క్రికెట్ 1996లో హాల్ ఆఫ్ ఫేమ్ గుర్తింపునివ్వగా 2009లో ఐసీసీ కూడా హాల్ ఆఫ్ ఫేమ్ గుర్తింపునిచ్చింది. టెస్టులలో ఫ్రెడరిక్ తొలి హ్యాట్రిక్ నమోదుచేయగా వన్డేలలో పాకిస్తాన్‌కు చెందిన జలాల్ ఉద్ దిన్.. 1982లో తొలి హ్యాట్రిక్ నమోదు (ఆస్ట్రేలియాపై) చేశాడు. టీ20లలో ఈ ఘనత సాధించింది ఆసీస్ దిగ్గజం బ్రెట్ లీ. ఈ ఆసీస్ మాజీ పేసర్.. 2007లో బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో తొలి హ్యాట్రిక్ నమోదుచేశాడు.

# ఎవ్వర్నీ వదలొద్దు.. అందర్నీ స్లెడ్జ్ చేద్దాం..


## ఈ బుడ్డోళ్లు మామూలోళ్లు కాదు..!



అంతర్జాతీయ క్రికెట్‌లో దూకుడుకు మారుపేరుగా ఉండే ఆస్ట్రేలియా తమ గెలుపులో ప్రత్యర్థి జట్లపై చేసే 'స్లెడ్జింగ్' కు అధిక ప్రాధాన్యతనిచ్చేది. ఆధునిక క్రికెట్‌లో కాస్త తగ్గింది గానీ స్టీవ్ వా, రికీ పాంటింగ్‌ల హయాంలో.. ముఖ్యంగా 1990, 2000వ దశకంలో స్లెడ్జింగ్ లేకుండా ఆసీస్ మ్యాచ్ ముగించలేదంటే అతిశయోక్తి కాదు. ఈ విధానం ఆసీస్ జట్టులో 12వ ఆటగాడని కూడా అప్పట్లో క్రికెట్ విశ్లేషకులు వాదనలు వినిపించారు. తాజాగా ఓ బుడ్డ కెప్టెన్‌తో పాటు టీమ్ మొత్తం.. ప్రత్యర్థులను ఆది నుంచే స్లెడ్జింగ్ చేద్దామని, ఎవ్వర్నీ వదిలే ప్రసక్తే లేదని చెబుతున్న వీడియో ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. మ్యాచ్ ఆరంభానికి ముందు తన జట్టుతో కలిసి చర్చిస్తున్న కెప్టెన్.. 'మొత్తం జట్టును స్లెడ్జింగ్ చేద్దాం.. ఎవ్వర్నీ వదిలే ప్రసక్తే లేదు. మిస్ ఫీల్డ్ చేసినా బౌలర్ సరిగ్గా బౌలింగ్ వేయకున్నా స్లెడ్జింగ్ చేద్దాం. అందరూ కెప్టెన్ చెప్పినట్టే వినాలి.. ఓకేనా.. మ్యాచ్ ఆరంభం నుంచే స్లెడ్జింగ్ మొదలుపెడదాం..' అంటూ చెప్పిన వీడియో నెట్టింట వైరల్ గా మారింది. ఆస్ట్రేలియా స్థాయిలో కాకపోయినా భారత క్రికెట్ జట్టు విరాట్ కోహ్లీ కెప్టెన్సీలో దూకుడుగా వ్యవహరించింది. అంతకుముందు ప్రత్యర్థులు తమను స్లెడ్జింగ్ చేసినా పట్టించుకోని భారత ఆటగాళ్లు.. కోహ్లీ కెప్టెన్సీలో మాత్రం 'నువ్వెంత అంటే నువ్వెంత' అనే స్థాయికి వెళ్లారు. అనవసరమైన గొడవలకు పోకుండా తమను ఎవరైనా ఏమైనా అంటే గట్టి సమాధానమివ్వడంలో కోహ్లీ జట్టును మరో లెవల్‌కు తీసుకెళ్లాడు. ఈ అగ్రెసివ్ ఆటతోనే భారత్.. ఆస్ట్రేలియాలో వరుసగా రెండు టెస్టు సిరీస్ (బోర్డర్ – గవాస్కర్ ట్రోఫీ) లను గెలుచుకుంది.

# 2వ టెస్ట్‌కు రంగం సిద్ధం.. టీమిండియా

## ప్లేయింగ్ 11పై ఉత్కంఠ..



భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య రెండవ టెస్ట్ జనవరి 3 నుంచి జరుగుతుంది. కేప్ టౌన్ వేదికగా ఇరు జట్ల మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమవుతుంది. ప్రస్తుతం 2 టెస్టుల సిరీస్‌లో భారత జట్టు 1-0తో వెనుకంజలో ఉంది. తొలి టెస్టులో సౌతాఫ్రికా ఇన్నింగ్స్ 32 పరుగుల తేడాతో టీమిండియాను ఓడించింది. అయితే, సిరీస్‌ను సమం చేయాలనే ఉద్దేశంతో భారత జట్టు కేప్ టౌన్ లో అడుగుపెట్టనుంది. అయితే, దక్షిణాఫ్రికా జట్టు సిరీస్ గెలవాలని కోరుకుంటోంది.

**కేప్ టౌన్ పిచ్ ఎలా ఉంటుంది?**

కేప్ టౌన్ పిచ్ దాని వేగవంతమైన పేస్, బౌన్స్‌కు ప్రసిద్ధి చెందింది. అదే సమయంలో, ఈ పిచ్‌కు సంబంధించిన అనేక ఫోటోలు వెలుగులోకి వచ్చాయి. పిచ్‌పై పచ్చగడ్డి వేసినట్లు ఈ చిత్రంలో స్పష్టంగా చూడొచ్చు. అంటే, ఫాస్ట్ బౌలర్లకు సహాయం ఉంటుంది. అదే సమయంలో బ్యాట్స్‌మెన్‌కు సవాల్ పెరుగుతుంది. టాస్ గెలిచిన జట్టు ముందుగా బౌలింగ్ చేయగలదని నమ్ముతున్నారు. కొత్త బంతి ప్రారంభ ఓవర్లలో ఫాస్ట్ బౌలర్లకు అనుకూలంగా ఉంటుంది. అయితే, మ్యాచ్ సాగుతున్న కొద్దీ బ్యాటింగ్ సులువైనప్పటికీ ఫాస్ట్ బౌలర్లకు పిచ్ మంచి మద్దతునిస్తుంది.

# కోహ్లీ కెప్టెన్సీలో చెలరేగిపోయిన సిరాజ్..




ఈ రోజుల్లో మహ్మద్ సిరాజ్ రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం భారత జట్టుతో దక్షిణాఫ్రికాలో ఉన్నాడు. టెస్టు క్రికెట్‌లో భారత జట్టు ప్రధాన ఫాస్ట్ బౌలర్లలో సిరాజ్ ఒకడు.

అతను టెస్ట్ క్రికెట్‌లో చాలా కీలక సందర్భాలలో టీమిండియా కోసం అద్భుతమైన ప్రదర్శన చేశాడు. అయితే, దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టెస్టులో సిరాజ్ రెండు వికెట్లు మాత్రమే తీశాడు.

సిరాజ్ విరాట్ కోహ్లీ కెప్టెన్సీలో 8 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. 15 ఇన్నింగ్స్‌లలో బౌలింగ్ చేశాడు. అతను 27.04 సగటుతో 23 వికెట్లు తీశాడు. అందులో అతని మ్యాచ్ బెస్ట్ 8/126. కోహ్లీ కెప్టెన్సీలో సిరాజ్ బౌలింగ్ స్ట్రైక్ రేట్ 50.8గా ఉంది.

కోహ్లీ కెప్టెన్సీతో పాటు, సిరాజ్ 14 టెస్టులు ఆడాడు. అందులో అతను 32.97 సగటుతో 38 వికెట్లు పడగొట్టాడు. ఈ కాలంలో అతని బౌలింగ్ సగటు 59.1గా ఉంది. ఈ లెక్కలు చూస్తుంటే విరాట్ కోహ్లీ కెప్టెన్సీ తర్వాత సిరాజ్ టెస్టు ప్రదర్శనలో కాస్తంత పతనమైందనే చెప్పాలి.

ఇది కాకుండా, రోహిత్ శర్మ కెప్టెన్సీలో మాత్రమే చూస్తే, సిరాజ్ ఇప్పటివరకు 7 టెస్టులు ఆడాడు. 11 ఇన్నింగ్స్‌లలో బౌలింగ్ చేశాడు. అతను 31.80 సగటుతో 15 వికెట్లు తీసుకున్నాడు. అందులో అతని మ్యాచ్ బెస్ట్ 5/84. ఈ సమయంలో సిరాజ్ బౌలింగ్ స్ట్రైక్ రేట్ 58.4గా ఉంది.

ఇప్పటి వరకు అంతర్జాతీయ కెరీర్.. మూడు ఫార్మాట్లలో ఆడిన భారత బౌలర్లలో సిరాజ్ ఒకరు. 2017లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన సిరాజ్ ఇప్పటి వరకు 22 టెస్టులు, 41 వన్డేలు, 10 టీ20 ఇంటర్నేషనల్స్ ఆడాడు. టెస్టులో 40 ఇన్నింగ్స్‌లలో బౌలింగ్ చేస్తున్నప్పుడు, అతను 30.73 సగటుతో 61 వికెట్లు తీశాడు. అందులో అతని అత్యుత్తమ మ్యాచ్ 8/126. ఈ కాలంలో అతని బౌలింగ్ స్ట్రైక్ రేట్ 56.0. సిరాజ్ టెస్టుల్లో రెండుసార్లు 5 వికెట్లు తీశాడు.

ఇది కాకుండా, ODI 40 ఇన్నింగ్స్‌లలో బౌలింగ్ చేస్తున్నప్పుడు, సిరాజ్ 22.79 సగటుతో 68 వికెట్లు పడగొట్టాడు. అందులో అతని అత్యుత్తమ 6/21. T 20 ఇంటర్నేషనల్‌లోని 10 ఇన్నింగ్స్‌లలో, సిరాజ్ 27.83 సగటుతో 12 వికెట్లు పడగొట్టాడు. అందులో అతని అత్యుత్తమ ప్రదర్శన 4/17. T20I లో, సిరాజ్ 8.78 ఎకానమీ వద్ద పరుగులు చేశాడు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**